తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం


వెల: ₹20

ఆగష్టు -2023



ఆగష్టు ఆకర్షణలు

- ముళ్ళపూడి రమణీయ కథలు
- స్మైల్ స్టార్స్
- పదానందం
- బాచి పురస్కారం-2023 కార్టూన్ పోటీ ఫలితాలు
- సోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు



# KNR PROPERTIES

BUY / SELL / LEASE



Ramakrishna Reddy

- కమర్షియల్ బిల్డింగ్స్
- అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్
- ఇండిపెండెంట్ హౌసెస్
- ప్లాట్స్ & ల్యాండ్స్
- విల్లాస్
- ఆఫీస్ స్పేస్


Contact:

**80000 45500**

**Address**

890, Hitech City,
Hyderabad- 500 081, Telangana
email: knrproperties54@gmail.com

**BANK LOAN AVAILABLE**

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

జీ'వనం'లో నవ్వు
నవ వసంతం

**ఆగష్టు-2023**

**21వ సంవత్సరం**

**230 వ సంచిక**

*Publisher& Editor-*
*Ramu.P*

*Full Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi

*D.T.P:*
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
*Cartonist* JSR
K.Sundaresayya &
Satyavathi
Md.Raj Mohammed
K.B.N.College

*Creative Team*
Dr. K.Ramakrishna
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Gandhi
GopalKrishna
Sangram
Krishna
Bomman
Venkat
Dayakar



ముఖచిత్రం: కైరా అద్వాని
కార్టూన్: గోపాలకృష్ణ

**సంవత్సర చందా-రూ.300/-**
(పోస్టల్ చార్జీలతో)

**2 సంవత్సరాల చందా-రూ.500/-**
(పోస్టల్ చార్జీలతో)

**జీవిత చందా- రూ.5000/-లు**

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.

గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...


## కథలు

| | | |
|---|---|---|
| రాఖీ భాయ్! | -నల్లపాటి సురేంద్ర | -22 |
| రాధ నవ్వింది | - కుంతి | -30 |
| రిమోట్ | -అభిమన్యు | -32 |
| 'ప్రెజర్' కుక్కర్ | -ఆర్.సి.కృష్ణ స్వామి రాజు | -35 |
| అ.భా.భా.భ | -పెనుమాక నాగేశ్వరరావు | -38 |
| జంబూకేశ్వర కవనం | -డా॥ ఎమ్.వి.జె. భువనేశ్వరరావు | -40 |

## శీర్షికలు

| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -7 |
| తెలుగా మజాకా?! | -డాక్టర్ కప్పగంతు రామకృష్ణ | -8 |
| ముళ్ళపూడి రమణీయ కథలు | -ముళ్ళపూడి వెంకటరమణ | -16 |
| స్మైల్ స్టార్స్ | | -26 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -28 |
| తర్మారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -37 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |

## స్పెషల్స్

| | | |
|---|---|---|
| యవ్వన గుళికలు | -దయాకర్ | -10 |

## సీరియల్

| | | |
|---|---|---|
| ఇందు చందు-నవ్వులవిందు | -కంఠ్లకుంట శరత్‌చంద్ర | -46 |

బాచి అవార్డు కార్టూన్ పోటీ ఫలితాలు 11

సోమయాజుల శివరామయ్య, హైమవతిగార్ల స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు 14

సరదా సామెతలు సేకరణ: కె.వి.వి.సత్యనారాయణ

## కార్టూన్ శీర్షికలు

| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -18 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -19 |
| చేపా చేపా నవ్వించమ్మా | -మల్లాది వెంకటకృష్ణమూర్తి | -24 |
| కోర్టూన్లు | -బాచి | -29 |
| తీన్మార్ | -శంకు | -32 |
| హాస్యబ్రహ్మలు | -అంతోటి ప్రభాకర్ | -36 |
| ఈ నెల దినం | -రామ్‌శేషు | -42 |
| డబుల్ ధమాకా | -లేపాక్షి | -43 |
| నవ్వేమందు | -ప్రసిద్ధ | -44 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -45 |
| కార్టూన్ బరస్ట్ | -వడ్డేపల్లి వెంకటేష్ | -48 |
| భలే బాస్ | -బొమ్మన్ | -49 |









## ఈ సంచికలో కార్టూనిస్టులు

- జయదేవ్
- సరసి
- శంకు
- బాచి
- లేపాక్షి
- గాంధీ
- గోపాలకృష్ణ
- దయాకర్
- నాగిశెట్టి
- ప్రసిద్ధ
- రామ్‌శేషు
- శర్మ
- బన్ను
- తోపల్లి ఆనంద్
- వడ్డేపల్లి వెంకటేష్
- టి.ఆర్.బాబు
- సునీల్
- బొమ్మన్
- భాను
- సురేంద్ర
- చక్రవర్తి
- శంబంగి
- ఎమ్.ఎ.రవూఫ్
- శేఖర్‌బాబు
- పద్మ
- శ్రీ
- కన్నాజి
- సునీల
- నాథ్
- పైడి శ్రీనివాస్
- కామేష్
- డి.శంకర్
- రఘు
- టి.భాస్కర్
- బసవేశ్వర్
- సునీల
- వైఎస్‌కుమార్
- గాయత్రి
- కృష్ణ
- ఎన్.పి.ఎస్.రావు
- ప్రసాద్ కాజ
- డేవిడ్
- వేంపల్లి బావాజీ
- అడ్డాల
- బీవీఎస్
- మణి

## హాయ్...సానందంగా...




**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... హాస్యప్రియులకు సన్నిహితులకు**
**హాస్యాభివందనాలు!**

మంచి మనసుతో ఆలోచిస్తే మంచి మంచి ఆలోచనలే వస్తాయి. 'అందరూ బాగుండాలి... ప్రతి ఒక్కరూ ఎదుటి వారి పట్ల స్నేహభావంతో ఉండాలి' అనే ఆలోచన ఎంతో గొప్ప ఆలోచన! ఇది ఎంత మంది ఆచరిస్తున్నాం?!... బాధాకరమైన విషయం ఏమిటంటే నీతులు చెప్పేవారు... ఏం చేయాలో చేయకూడదో చెప్పే 'గొప్ప'వారు కూడా ఇలా ఆలోచించటం లేదేమోనని సందేహం! అసలు ఈ 'గొప్పవారు' అంటే ఎవరు? వారిని మనం గొప్ప వారిగా గుర్తించి, గౌరవించటానికి వారికుండే అర్హత ఏమిటి?... ఇదీ మనం ఆలోచించవలసిన విషయం! దేవుళ్ళ గురించి చెప్పేవాళ్ళా? డబ్బులు దానం చేసే వాళ్ళా? రాజకీయ నాయకులా? ప్రముఖ వ్యక్తులా?... నిజంగా వీరందరూ గొప్ప వ్యక్తులేనా? వీరు చేసే పనులన్నీ గొప్పవేనా?...లేక గొప్పగా 'మాత్రమే' కనిపిస్తాయా?... అందరినీ ఎక్కువ తక్కువ కాకుండా సమభావంతోనే గౌరవిస్తారా? చిత్తశుద్ధితో మంచి ఆలోచనలతో ఎదుటివారిని బాధించే విధంగా కాకుండా ప్రవర్తించే వ్యక్తులే నిజంగా గొప్పవాళ్ళు! మనం ఎన్ని మాటలు విన్నా అందులో మంచినే గ్రహిద్దాం... అసూయపడే వ్యక్తులకు దూరంగా ఉందాం! మంచిగా నటించేవాళ్ళ పట్ల జాగ్రత్త వహిద్దాం!.. పాజిటివ్ ఎనర్జీని అలవర్చుకుని మన 'విజ్ఞత'తో మంచిగా ఆలోచిస్తూ, గొప్ప వ్యక్తిత్వం సంతరించుకుని ఆ 'గొప్పతనం' మన స్వంతం చేసుకుందాం!...

చాలామంది సోకాల్డ్ గొప్పవాళ్ళకంటే మనం గొప్పగా ఉందాం!

అందరూ హాయిగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ.....





## రీసౌండ్

✦ **పి.వి.శ్రీనివాస్‌శ్రీలేఖ, సికింద్రాబాద్**

'తెలుగా మజాకా!' కథా-శీర్షిక పత్రికకు ఇంకో హైలైట్. హాస్యం గానే కాకుండా తెలుగులో మామూలుగా జరిగే తప్పులు చూపిస్తూనే, ఉచ్చారణ కూడా సరిదిద్దుకోవటం నేర్పించారు. డాక్టర్ కప్పగంతు రామకృష్ణగారికి రెండింతల ధన్యవాదాలు. నిజంగా వారు తెలుగు భాషకే డాక్టర్. కథలు, కార్టూన్లు అన్నీ కడుపుబ్బా నవ్వించాయి. హాస్యానందం పత్రిక ప్రశాంతత మరియు ఆహ్లాదకరమైన మనస్సు, వాతావరణం తద్వారా... మంచి ఆరోగ్యం ఇచ్చే డాక్టర్.



'తెలుగా మజాకా!' మాకు చిన్నప్పటి 1976 'అమెరికా అమ్మాయి' తెలుగు సినిమాను తలపించింది. అందులో ఒక అమెరికా అమ్మాయి తెలుగు భాష, పాటలు మరియు నాట్యం చక్కగా నేర్చుకొని, మన సంప్రదాయానికి తగ్గట్టు వేష-భాషతో అందరి తెలుగువారి హృదయాలు చూరగొంటుంది. ఆ సినిమాలోని పాట 'పాడనా తెనుగు పాట...' ద్వారానే మాకు తెలిసింది- తెలుగును తెనుగు అని కూడా అనవచ్చు అని. ఆ సినిమాలో హీరోయిన్‌గా చేసింది ఫ్రాన్స్ అమ్మాయి - డాన్సర్ అన్నిక్ చేమొట్టి. ఆమె అమెరికా అమ్మాయి కాదు!

✦ **ఆర్.నీరజ, బెంగళూరు**

**మన** ముందుతరం వారి అనుభవాలు మనకి చాలా విషయాల్లో మార్గదర్శకం అవుతుందని ఎడిటర్ గారు చెప్పిన విషయాలు అక్షర సత్యాలు. హాస్యానందంలో నవ్వించే కథలు, కార్టూన్లే కాకుండా ఆనందమయ జీవితానికి సంబంధించిన విషయాలు 'హాయ్ సానందంగా'లో ప్రస్తావిస్తూ మీరు చేస్తున్న కృషి అభినందనీయం. అలాగే పత్రికలో ప్రచురిస్తున్న కంటెంట్ పట్ల మీ శ్రద్ధ ప్రస్ఫుటమవుతుంది. తెలుగులో ఒక మంచి హాస్యపత్రిక వెలువరుస్తున్న మీకు మా అభినందనలు.

✦ **బి.వి.రామారావు, హైదరాబాద్**

**జూలై** హాస్యానందంలో ప్రచురించిన 'తెలుగా మజాకా' శీర్షిక వినూత్నంగా ఉండి... మనం తెలుగు భాషలో చేస్తున్న పొరపాట్లను సహేతుకంగా చెప్తున్నారు. ఈ విషయాలను కథ రూపంలో సమర్పిస్తున్న రచయిత డా॥ కె.రామకృష్ణగారికి కృతజ్ఞతలు. అలాగే ఈ సంచికలో ప్రచురించిన 'అపస్మారక కథల పోటీ' కథ, ఇలా కథల పోటీలు నిర్వహిస్తున్న కొందరికి చెంపపెట్టు! రచయిత గంగాధర్‌గారికి అభినందనలు.


## కె.బి.ఎన్ కాలేజి వారు నిర్వహిస్తున్న కార్టూన్ పోటీ

హాస్యానందం సౌజన్యంతో
**కె.బి.ఎన్.కాలేజి, విజయవాడ** వారు
ఈ కార్టూన్ పోటీని నిర్వహిస్తున్నారు.
నేటి విద్యా వ్యవస్థని, అలాగే కె.బి.ఎన్. కాలేజి ప్రాముఖ్యాన్ని ప్రతిబింబించేలా కార్టూన్లు ఉండాలి!
(కాలేజి వివరాలకై kbncollege.ac.in లో చూడండి)

**అంశం**

**చదువు'కుందా'మా?...**
**చదువు'కొందా'మా?...**

ఒక్కో కార్టూన్‌కి 500 రూపాయలు చొప్పున 20 బహుమతులు+ప్రశంసాపత్రం!

నచ్చిన కార్టూన్లు కాలేజి సావనీర్‌లో ప్రచురించబడతాయి.
ప్రశంసాపత్రం అందజేయబడుతుంది.

కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ: ఆగష్టు 10, 2023

ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను-
hasyanandampoteelu@gmail.com



సరదా సామెతలు: ఇంటి నిండా కోళ్ళు ఉన్నవి కానీ... కూసేందుకు ఒక్క కోడి లేదు!

# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు
**ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**




కార్టూన్ ఇష్టులు
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.







కార్టూనిస్ట్
**శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.








**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.



కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.






డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
*ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ పాలక మండలి సభ్యులు*
90320 44115

**ఆధునికత పెరిగిన ఇప్పటి తరంలో భాష కూడా ఎన్నో ఆధునిక పోకడలు పోతోంది. దీని వల్ల అర్థాలు మారి అనర్థాలు జరుగుతున్నాయి. తెలుగు మాట్లాడే క్రమంలో జరిగే పొరపాట్లు, వాటివల్ల జరిగే తప్పులు, వాటిని సరిచేసుకోవాల్సిన విధానాలు అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో... భాషా చమత్కారాన్ని ఉపయోగిస్తూ చేస్తున్న ప్రయత్నం ఇది.**

**(గత సంచిక తరువాయి)**

**ఎ**వరు తీసుకొచ్చారో ఏమో... కాసేపట్లో నా భార్య నా ముందు నిలబడింది. నరకాసురుడి మీద బాణం వదలడానికి సిద్ధంగా ఉన్న సత్యభామ కనిపించింది ఆమెలో.

అంతే! తుస్! నా కోపం, ఆవేశం చల్లారిపోయాయి మండుతున్న బొగ్గుల మీద నీరు చల్లినట్టు.

పిల్లలు ఆటోలో సిద్ధంగా ఉన్నారు. నా చెయ్యి పట్టుకుని జరజరా లాక్కొచ్చి... ఆటోలో పడేసింది అర్ధాంగి.

అప్పటిదాకా అరిచిన ఆవేశం అణగారిపోయింది. అందరి ముఖాలూ రైలింజనులో కాలుతున్న రాక్షసి బొగ్గు కణికల్లా ఉన్నాయి. పది నిమిషాల్లో ఆటో ఇంటికి చేరుకుంది. ఏవో అరుపులు, కేకలు, అలకలు, కొట్లాటలు... ఆ తర్వాత ఏం జరిగిందో నాకు పూర్తిగా గుర్తులేదు.

✦✦✦

రోజులు భారంగా గడుస్తున్నాయి. యజమాని ఆదేశాల ప్రకారం నడిచే పెంపుడు కుక్క మాదిరిగా ఈ మధ్య నేను మా ఆవిడకు ఇచ్చినమాట తు.చ. తప్పకుండా పాటిస్తున్నాను.

కానీ, తెలుగు ఉపాధ్యాయుడి బుద్ధి కదా! ఎంతకాలం ఆలోచన చెయ్యకుండా, ఆవేశపడకుండా ఉంటుంది?

అదుగో... ఆ సన్నివేశం రానేవచ్చింది.

ఏదో సాహిత్య సంస్థ వారు కవి సమ్మేళనం పెడుతున్నారని తెలిసి, ఆ రోజు బడి సమయం పూర్తికాగానే నేరుగా సభకే వెళ్ళాను.


అప్పటికింకా సభ ప్రారంభం కాలేదు. అప్పటికే అక్కడ చేరినవాళ్ళు పిచ్చాపాటి కబుర్లు మొదలుపెట్టారు.

"ఈ మధ్య అన్నిచోట్లా వివక్షత పెరిగిపోయిందండీ...ప్రాంతాలు, కులాలు... అబ్బో! అదీ ఇదీ అని లేదు. అన్నిచోట్లా వివక్షతే!" అంటూ తీవ్రంగా ఆవేదన చెందుతున్నాడో పెద్దమనిషి.

ఇంకేముంది... జరగాల్సింది జరిగిపోయింది.

ఆ మాటలు నా చెవిన పడనే పడ్డాయి.

"మాస్టారూ! మీ ఆవేదన నిజమే. అర్థం చేసుకోగలను. కానీ, మీరు కూడా ఓ విషయం అర్థం చేసుకోవాలి... ఎవరెంతస్థాయిలో తేడా చూపించినప్పటికీ **వివక్షత** అనకూడదు. **వివక్ష** అనే అనాలి. అదే సరైన పదం!" అంటూ వివరంగా చెప్పాను.




**'అమ్మనుడిని అటకెక్కిస్తారా!' సౌజన్యంతో**

అంతే! కొడిగట్టిన ఆముదందీపం మాదిరిగా మారిందా పెద్ద మనిషి ముఖం. విషయం గమనించి, అక్కడనుంచి నెమ్మదిగా జారుకున్నా.

ఇంతలో ఒక్కొక్కరుగా సభకు చేరుకున్నారు. కవిసమ్మేళనం మొదలైంది. ముఖ్యఅతిథిగా వచ్చిన పెద్దాయన ఆధునిక కవిత్వం గురించి

సరదా సామెతలు
**చస్తానని చద్ది అన్నము తింటే... చల్లగా నిద్ర వచ్చిందట!**

ఆవేశంగా ఉపన్యాసం చెబుతున్నాడు.

"సంస్కృతంతో నిండిపోయిన కవిత్వం కాదు మనకు కావాల్సింది. సమాజ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే కవిత్వం రావాలి. ఇవాల్టి కవిత్వం అంతా వందకు తొంభై శాతం వచన కవిత్వమే. ఇప్పటికీ సమాజంలో వివక్షతకు గురవుతున్న అనేక వర్గాలు ఉన్నాయి. వాటి గురించి కూడా కవిత్వం రాయాలి..." అంటూ... ఇంకా ఏదో చెబుతున్నాడు కానీ నాకైతే ఏమీ వినబడటం లేదు.

"ఏమిటండీ భాషాజ్ఞానం కనీసంగా కూడా లేకుండా మాట్లాడుతున్నాడీ పెద్దమనిషి... **ప్రముఖము** అనే పదానికి మొదలు, చివరా రెండు ప్రత్యయాలు చేర్చడం అసమంజసం. **ప్రధానత** లేదా **ప్రాధాన్యం** అనే ప్రయోగించాలి. అలాగే, **వందకు తొంభై శాతం** అనకూడదు. శాతం అంటేనే వందకు అని అర్థం. కాబట్టి, వందకు అని మళ్ళీ ప్రత్యేకంగా చెప్పకూడదు. **తొంభైశాతం** అంటే సరిపోతుంది. అదే సరైనమాట కూడా. అలాగే **వివక్షత** అనే పదం తప్పు. **వివక్ష** అని మాత్రమే అనాలి!" అంటూ పక్కనున్న పెద్దాయనకు వివరంగా చెప్పాను... కానీ ఆయనలో ఏ విధమైన స్పందన కనిపించలేదు.

"ఈ తెలుగు మాస్టారి బాధ తట్టుకోలేక ఆయనకు రెండు పక్కలా చెవిటివాళ్ళను కూర్చోబెట్టారు నిర్వాహకులు..." అంటూ ఎవరో గుసగుసలాడటం వినిపించింది.

ఇంతలో, పక్కనున్న పెద్దమనిషి 'ఏమిటలా గునుస్తున్నారు. వినబడటం లేదు. కాస్త గట్టిగా చెప్పండి' అనడంతో మనసు చివుక్కుమంది.

తెలుగుతల్లికి మనసులోనే క్షమాపణ చెప్పుకుని ఇంటికి బయల్దేరాను.

✦✦✦

ఇవాళ గ్రహాలన్నీ నాకు బాగా అనుకూలిస్తున్నట్లు అనిపిస్తోంది.


ఎందుకైనా మంచిదని దినపత్రికలో 'రాశి ఫలాలు' చూసుకున్నా... అనుకోని సంఘటనలు ఎదురవుతాయి అని రాసి ఉంది.

అవును! నిజమే! ఎప్పుడూ నన్ను గద్దిస్తుండే శ్రీమతి ఉదయం నుంచి ఒక్కమాట కూడా అనలేదు. ఇది అనుకోని సంఘటనే కదా!

'భలే మంచి రోజు...పసందైన రోజు...' అంటూ పాట మనసులోనే పాడుకుంటున్నా... నా ఆనందం అంతలోనే ఆవిరైపోతుందని ఊహించలేదు.

ఏం జరిగిందంటారా... నేను రాశి ఫలాలు చూసుకున్న కొద్దిసేపటికే, నా శ్రీమతి కాఫీ గ్లాసుతో ప్రత్యక్షమైంది. అడక్కుండానే వరమిచ్చే దేవతలా వచ్చిందేమిటో అనిపించినా, కాఫీకి బానిసను కావడంతో... ఇంకేం ఆలోచించకుండా ఫిల్టర్ కాఫీ అంతు చూద్దామని నిశ్చయించుకున్నా.

ఇక, అసలు సన్నివేశం మొదలైంది.




మొదటి గుక్క అలా గొంతులోకి దిగిందో లేదో... తన చెల్లెలికి జరిగిన పెళ్ళిచూపుల విషయం చెప్పడం మొదలుపెట్టింది శ్రీమతి.

"వాళ్ళకి అంతగా స్థోమత లేకపోయినా... డిమాండ్లకు మాత్రం తక్కువ లేదు. ఆస్థీ, అంతస్థూ ఏ ఒక్కదాంట్లో మనకు తూగలేరు. అయినా... పిల్లాడు మంచివాడని మా నాన్న ఆశపడ్డారు..." ఇంకా ఏదో చెబుతోంది...

"అసలు విషయం... నీకు అర్థ కాలేదే నా రత్నం. **స్థోమత** అనకూడదు. **స్తోమత** అనాలి. అలాగే, **ఆస్థీ అంతస్థూ** అనకూడదు. **ఆస్తి, అంతస్తు** అనేవే సరైన పదాలు..." అంటున్నానో లేదో నా నడినెత్తి మీద నిమ్మకాయ పరిమాణంలో బొప్పికట్టిన బాధ... ఇంకో మాట మాట్లాడనివ్వలేదు. ఏం జరిగిందో, ఎలా జరిగిందో కూడా ఊహకు తట్టడం లేదు.

అనుకోని సంఘటనలు ఎదురవుతాయన్న జ్యోతిష్యుడి మీద నమ్మకం ఇంకా పెరిగింది.

✦✦✦

ఆ రోజు సాయంత్రం వాకిట్లో అలా వాలు కుర్చీలో సేద తీరుతున్నాను. ఇంతలో–

"మాస్టారూ! మా సంస్థ దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నాం!" అంటూ ఓ సంస్థ నిర్వాహకుడు ఆహ్వానపత్రిక అందించాడు.

"సంతోషం బాబూ! కానీ, ఒక్కమాట.. తెలుగుభాషలో అబ్ది అనే పదం లేదు.

**దశాబ్ది, శతాబ్ది** అని రాయకూడదు... **దశాబ్దము, శతాబ్దము** అనే రాయాలి..." అంటున్నానో లేదో నా రెండు కాళ్ళను ఎవరో పట్టుకున్నట్టు అనిపించి, కిందకు చూసా.

ఆ నిర్వాహకుడే... నా పాదాలు పట్టుకుని ప్రార్థిస్తున్నాడు.

"మీకు కుదరకపోతే రావాల్సిన అవసరం లేదు మాస్టారూ... మీ ఆశీస్సులు ఇవ్వండి చాలు!"

"సరే" అంటూ అభయం ఇచ్చేసరికి ఆనందంతో పొంగిపోయి, అక్కడ నుంచి పరారయ్యాడా నిర్వాహకుడు.

ఇవాల్టికి చాల్లెండి! లోపలికి వస్తే అందరం కలిసి భోజనం చేద్దాం అనే గద్దింపు వినబడటంతో, బుద్ధిగా లోపలికి నడిచా. ఆ స్వరం నా 'రత్నా'నిదే. **(సశేషం)**

సరదా సామెతలు

**అవలక్షణాల వాడికి అక్షంతలు ఇస్తే అవతలకు పోయి నోట్లు వేసుకున్నాడట!**

# యవ్వన గుళికలు

DAYAKAR










## కార్టూన్ పోటీ ఫలితాలు

**మొదటి బహుమతి రూ.3,500/-లు పొందిన కార్టూన్**




**రెండవ బహుమతి రూ.2,500/-లు పొందిన కార్టూన్**




**ఈ**సారి బాచిఅవార్డు-2023, సోమయాజుల అవార్డు-2023 కార్టూన్ల పోటీలకు మన కార్టూనిస్టుల నుండి విశేషమైన స్పందన లభించడమే కాకుండా చాలామంది ఔత్సాహిక ఆడ, మగ కార్టూనిస్టులు పాల్గొనడం నిర్వాహకులైన మాకు ఎంతో ఆనందం కలిగించింది.

బాచి అవార్డుకి దాదాపు 80మందికిపైగా కార్టూనిస్టులు పాల్గొని 200పై చిలుకు కార్టూన్లు పంపగా.. సోమయాజుల అవార్డుకి 67మంది కార్టూనిస్టులు దాదాపుగా 175 కార్టూన్లు పోటీకి పంపడం జరిగింది.

ఇన్ని కార్టూన్లు వచ్చిన గానీ న్యాయనిర్ణేతలకు కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. అవేమిటంటే కొన్ని కార్టూన్లకే బహుమతి పరిమితం చేయటం!... అందువలన బాచి అవార్డులో బహుమతి మొత్తం కొంచెం అటు ఇటుగా సర్దుబాటు చేసి (బడ్జెట్‌కి లోబడి)ఎక్కువమంది కార్టూనిస్టులకు బహుమతులు ఇవ్వడానికి నిర్ణయించి, మొదటి,రెండు, మూడు బహుమతులతోపాటు జ్యూరీ బహుమతులు 5 కాకుండా 10గా ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో కార్టూనిస్టు మిత్రులు అర్ధం చేసుకుని మా నిర్ణయాన్ని ఆహ్వానిస్తారని ప్రార్ధిస్తున్నాము.

ఏది ఏమైనా ఎక్కువమంది పాల్గొని... ఎక్కువ కార్టూన్లు పంపి మమ్మల్ని ఆనందపరిచినా, కొంచెం వెలితి ఎక్కడో కనబడింది... ఏమిటంటే 'వాసి' కొంచెం తగ్గిందనే చెప్పాలి. అయినాగానీ బహుమతులు పెంచి సర్దుబాటు చేయటం జరిగింది.

ఎప్పటిలానే ఈ అవార్డులు క్రమశిక్షణతో నిర్వహించి తూచా తప్పకుండా షెడ్యూల్ ప్రకారమే సభ నిర్వహించడంలో మీ వంతు కృషి, సహకారంతో మాతో నడుస్తున్నందుకు ప్రతి కార్టూనిస్టుకి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాం.




ఈసారి సభలో 'ఒక ప్రత్యేక బహుమతి' కూడా ఒకరికి ప్రకటించబడుతుంది. ఈ సభలోనే అందజేస్తాం.

ఈ బహుమతుల ప్రదానోత్సవం ఆగష్టు, 15న విజయవాడలో నిర్వహించబడుతుంది.

**-బాచి**

సరదా సామెతలు: కొండంత దూదికి కొండంత నిప్పెందుకు?

## మూడవ బహుమతి రూ.2000/-లు పొందిన కార్టూన్




హాస్యానందం సౌజన్యంతో నిర్వహించిన- బాచి పురస్కారం, సోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక పురస్కారం, కార్టూన్ పోటీలు- ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీబాచిగారు, ఎమ్.వి.రమణగారు నిర్వహించారు.


పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులందరికీ అభినందనలు. విజేతలకు శుభాకాంక్షలు.

కార్టూనిస్టులను ప్రోత్సహిస్తూ నిర్వహిస్తున్న పోటీ నిర్వాహకులకు హృదయ పూర్వక అభినందనలు.

-ఎడిటర్


## జ్యూరీ బహుమతులు పొందిన కార్టూన్లు...ఒకో కార్టూన్‌కి రూ.500/-లు(10) నగదు బహుమతి

















సరదా సామెతలు: ఇల్లే తీర్థం... వాకిలే వారణాసి... కడుపే కైలాసం!







# ఆహ్వానము

**బాచి అవార్డు & శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక కార్టూన్ల పోటీల్లో బహుమతి పొందిన విజేతలకు బహుమతి ప్రదాన సభ**

**ఆగష్టు,15 వ తేదీ, మంగళవారం, విజయవాడ బందరురోడ్డులో రాఘవయ్య పార్క్ ఎదురుగా ఉన్న 'బాలోత్సవ భవన్‌లో' సాయంకాలం 6గంటలకు.**

సరదా సామెతలు

ఆలికి అన్నం పెట్టడం ఊరికి ఉపకారమా?!




# కార్టూన్ పోటీ ఫలితాలు




అందరికీ నమస్కారం. మా తల్లి తండ్రుల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న సోమయాజుల శివరామయ్య, హైమవతిగార్ల స్మారక కార్టూన్ పోటీలు విజయవంతంగా 5వ సంవత్సరం లోకి ప్రవేశించాము. ఎప్పట్లాగే కార్టూనిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీకి సుమారు 175 దాకా కార్టూన్లు వచ్చాయి. అందరూ వివిధ అంశాల మీద నవ్వులు కురిపించే కార్టూన్లు పంపారు. అందులోంచి ఉత్తమమైన కార్టూన్లుఎంపిక చేయడం కొంచెం కష్టమైనా, సహచరుల సహకారంతో చేయగలిగాము... బహుమతులు పొందిన కార్టూనిస్టులకు నా అభినందనలు. పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులందరికీ నా ధన్యవాదాలు. బహుమతులు పొందినవి కాక మిగతా కార్టూన్లు బాగా లేవని కావు. ఎంపిక అనే ప్రక్రియ ఒకటి ఉంది కాబట్టి కొన్నింటికి మాత్రమే బహుమతులకు ఎంపిక చేయటం జరిగింది.


ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహించిన ప్రముఖ కార్టూనిస్టు శ్రీబాచిగారికి, హాస్యానందం సంపాదకులు శ్రీరాముగారికి నా కృతజ్ఞతలు. బహుమతి ప్రదాన కార్యక్రమం ఆగష్టు,25న విజయవాడలో నిర్వహించబడుతుంది.

**-ఎస్.వి.రమణ.రిటైర్డ్ ఇంజనీర్,**
**హైదరాబాద్**


## మొదటి బహుమతి రూ.2,500/-లు పొందిన కార్టూన్




## రెండవ బహుమతి రూ.1,500/-లు పొందిన కార్టూన్






## మూడవ బహుమతి రూ.1000/-లు పొందిన కార్టూన్






సరదా సామెతలు


## జ్యూరీ బహుమతులు పొందిన కార్టూన్లు...ఒకో కార్టూన్‌కి రూ.500/-లు నగదు బహుమతి




### శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక అవార్డు-2023 గ్రహీత-ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీవినోద్

సుమారు 32 ఏళ్ళ నుండి కార్టూన్లు వేస్తున్న వినోద్ పూర్తి పేరు- వినోద్ కుమార్ చింతా. 1991లో ఆంధ్రప్రభలో మొదటి కార్టూన్ అచ్చయ్యింది. ఇప్పటిదాక పదివేలకు పైగా కార్టూన్లు వివిధ పత్రికల్లో ప్రచురించబడింది.



కర్ర లేని వాడిని గొర్రె కూడా కరుస్తుంది! — సరదా సామెతలు


# ముళ్లపూడి రమణీయ కథలు

AKSHAGNA PUBLICATIONS సౌజన్యంతో



## ఆచేతిచేత

**బొమ్మ వంట చేస్తూ ఉండగానే, అక్కడ తారట్లాడి, ఆవిడ కన్ను మరగేసి వత్తుల పెట్లో డబ్బులు చెక్కెయ్యడంలో భీమ శంకరంగారు చిన్నపుడు సిద్ధహస్తుడు. ఆ రోజుల్లో వెనకబడ్డ స్నేహితులకు కిటుకులు ఉపదేశించి గురువనిపించుకున్నాడు. బడి ఎగేసి కాలవగట్లవెంట బీడీలు కాలుస్తూ రోజుల తరబడి తిరిగినా గోడ కట్టినట్టు అబద్ధాలు చెప్పి ఎవరికీ అందకుండా నిభాయించుకోగలిగిన సాటిలేని మేటి మొనగాడు.**




దరిమిలా పెద్దవాడయ్యాక, ఆఫీసుకు చెప్పిన జబ్బు చెప్పకుండా సెలవు పెట్టి నెగ్గుకొచ్చిన ధీశాలి. ఆమెరికన్ పుస్తకాల సలహాలతో ఇంకా ఎన్నో పరిస్థితులకు తట్టుకోవడం, సమస్యలను ఎదుర్కోడం, ఎదిర్చి నిలబడడం నిలచి పరిష్కరించడం నేర్చుకున్నాడు. చిన్నప్పుడు కంఠతా వచ్చిన పదమూడో ఎక్కంలాగే ఇదీ క్రమేపీ రూపుమాసింది ఆ రోజులు వెళ్ళి పోయాయి.

అంతటి భీమశంకరంగారు ఏభయ్యో పడిలో పడ్డాక, ఒక ఆది వారంనాడు, యెదుట గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్న పాతికేళ్ళ కుమార రత్నం వంక బాధగా చూస్తూ పడక కుర్చీలో పడుకుని సతమతమవుతున్నాడు.

"చలేస్తోందని చెప్పి చూడరా నాయనా!" అన్నాడు చివరికి.

"శాలువా కప్పుకోమందండి... లేపోతే సావిట్లోకొచ్చి పడుకోమంటోందండి!..." అన్నాడు కుమారుడు వినయంగా.

"అఘోరించకపోయింది. అయినా... కాపోయినా ఏం మహిళలురా అబ్బాయి. ప్రాణాలు తోడేస్తున్నారనుకో. మొగుడు వెధవ ఆదివారం పూట కాస్త ఊళ్ళోకెళ్ళాలంటే వీళ్ళ నిఘా ఏమిట్రా?" అన్నాడు భీమశంకరం ప్రాణం విసుగెత్తిపోయి.

కొడుకు తలవంచుకున్నాడు.

సరదా సామెతలు

**ఆహార వ్యవహారములో మొహమాటం పనికిరాదు!**

"టైమెంతయిందిరా?"

"మూడున్నరండి!"

"అయ్య బాబోయ్! రైలుకింక గంటన్నర ఉందన్న మాట!" అన్నాడు భీమశంకరంగారు.

ఆయన ఆ ఉదయం తొమ్మిది గంటల నుంచి మూడున్నరవరకూ పదిసార్లు టైమడిగి తొమ్మిదిసార్లు అయ్యబాబోయ్ అన్నాడు.

ఈ కథ **'అక్షజ్ఞ పబ్లికేషన్స్'** వారి **'భగ్నవీణలూ బాష్పకణాలూ'** పుస్తకంలో ప్రచురించబడినది.
ఈ పుస్తకంలో 'ముళ్ళపూడి వారి 7 రమణీయ కథలు ఉన్నాయి.
వెల:150 రూపాయలు.
ఈ పుస్తకం కావలసినవారు ఈ నెంబరుకు సంప్రదించండి-
**8341450673**




ఒకసారి అబ్బా అపుడే రెండయిందిరా అన్నాడు. క్రితం రాత్రి తొమ్మిదినుండి ఆ రోజు ఉదయం ఏడు గంటల వరకూ కొడుక్కి డబ్బివ్వమనీ, ఏడు నుండి తొమ్మిది వరకూ తన పంచె, చొక్కా, కండువా తన ముఖాన తగలెయ్యమనీ భార్యను పరిపరివిధాల బ్రతిమాలుతూ వచ్చాడు.

ఆరు మూడయేది మూడు ఆరయేది 'ఆ యాభై' మాత్రం ఇచ్చేది లేదని ఆవిడ ఖరారుగా చెప్పేసింది.

"కట్నం లేకుండా పిల్లని చేసుకున్నాం కదా!... ఆ మాత్రం అల్లుడు గదా అని ఓ నూటపదహార్లు పండగ పేరు చెప్పి వాళ్ళివ్వరాదా! మన వెధవాయ పెళ్ళాంచేత అడిగించరాదా?" అని ఆవిడ రాత్రి గట్టిగా అనేసింది.

మెల్లిగా వెధవా అంటే గట్టిగా ముండ అనే తరహా మనిషి భీమశంకరం గారి భార్య.


పండక్కి అత్తారింటికి వెళ్ళి మళ్ళా పట్నం వెళ్తూ కొడుకూ కోడలూ ఇక్కడ దిగారు.

ఓ నెల జీతం ముందే తీసుకుని ప్రయాణాలకు ఖర్చు పెట్టేసినందువల్ల, పట్నంలో కొంప చేరగానే ఆవగింజ దగ్గర్నుంచి తడుముకోవాలని బండి దిగిన గంటలో కొడుకు విన్నవించుకున్నాడు. ఉన్న డబ్బు రైలుకి కటాకటిగా సరిపోతుందని కూడా చెప్పుకున్నాడు.

భీమ శంకరంగారి గుండె కరిగిపోయింది.



ఆహార వ్యవహారములో మొహమాటం పనికిరాదు! సరదా సామెతలు




ఆయనభార్య ససేమిరా కానీ ఇవ్వడానికి వల్ల కాదంది. ఆపాటి జాలి తనకీ ఉందని కూడా చెప్పింది. అవతల కొడుకూ కోడలూ విని ఏమనుకుంటారో అని భీమశంకరంగారి బెంగ.

"సరేలే. నువ్వు ఇవ్వద్దు, పొద్దున నేనే చూసుకుంటా!" అన్నాడు చాలా గంభీరంగా.

ఆదివారం ఉదయం ఆయన లేచి అప్పుకు వెళ్ళబోయేసరికి చొక్కా పంచె, కండువా కనబడలేదు. పెట్టె తాళం వేసుంది.

"ఓసే... నా చొక్కా ఏదీ!" అంటూ వంటింట్లోకి వెళ్ళాడు.

"ముందు స్నానం చెయ్యండి." అందామె.

శంకరంగారు స్నానంచేసి కట్టుకున్న పంచె తడిపేశాడు... ఓ అంగ వస్త్రం, తువ్వాలూ అందించిందావిడ. అవి కట్టుకుని... దేవుడికి దీపం వెలిగించి... ఓ పువ్వు ముక్క పడేసి లేచాడు. ఉట్టివెనక చిలక కొయ్యకి తగిలించి ఉన్నాయి తన ఆఫీసు దుస్తులు.

కాస్త ఆశ్చర్యపడుతూ తీసుకోబోయేసరికి "ఆగండి! ఆదివారంపూట ఎక్కడి కెళ్తారు?" అందామె.

"పనుంది"

"నాకు తెలుసు ఆ రాచకార్యం... మీరేం వాడికి డబ్బు తెచ్చివ్వక్కర్లేదు. అంత అవసరమయితే ఇక్కడింకొక రోజు ఉండి, అత్తారింటి నించి తీగె టపామీద తెప్పించుకోమనండి."

"అది కాదే..."

"మీరు ముందు వీధరుగు మీదకెళ్ళి కూర్చుని పేపరు చదువుకోండి. నాకు పనుంది... పాలకాయలూ జంతికలూ చెయ్యాలి."

శంకరంగారు నోరు మూసుకుని వీధరుగు మీద కెళ్ళిపోయాడు.

కొడుకు అక్కడ కూర్చుని ఆలోచిస్తున్నాడు. ఎన్నడూ నోరెత్తి అడగనివాడు ఇన్నాళ్ళకి తనని అడగడం, తను ఇవ్వలేని పరిస్థితిలో పడడం చాలా బాధ కలిగించింది శంకరంగారికి.


"బాబూ ఇవాల్టికాగి, రేపు వెళ్ళరాదురా. ఇవాళ ఆదివారం, రొఖం జతపడింది కాదు!" అన్నాడు ఎంతో లాలనగా.

"లేదండీ నాన్నగారూ. రేపే జాయినయి పోవాలి."

శంకరంగారు దిగాలుగా కూలబడ్డాడు కుర్చీలో తను ఒక్కడుగు అలా వెళ్ళొస్తే ఎవడి నెత్తో కొట్టి యాభై కాదు వందైనా పుట్టించ వచ్చునని ఆశ ఉంది. కాని, ఇంట్లో ఆడది మొండికెత్తి పోయి, తన చొక్కాపంచె వంటింట్లో పెట్టుకుని ఇవ్వను పొమ్మంటే ఎలా చావడం?..... తాలూకా ఆఫీసులో కాషియర్ గిరీ అఘోరిస్తూ అంగోస్త్రం కట్టుకు ఊరేగడం అంటే ఒళ్ళు చచ్చిపోయినట్లుంది. అబ్బాయికే చీటీ రాసిచ్చి పంపుదామంటే మనసొప్పలేదు. వాడిప్పటికే ఎంతో మధనపడి, "డబ్బు వద్దులెండి నాన్నగారూ!" అంటున్నాడు.

కన్నకొడుకుకి కానీ దబ్బివ్వలేనివాడినా అనుకుని ఒక్కసారిగా తెగించి, వంటింట్లో కెళ్ళి– "నాకు పనుంది. గుడ్డలిలా పారెయ్!" అన్నాడు గంభీరంగా.

ఆవిడ వల్లకాదు పొమ్మంది... అంతకన్నా గంభీరంగా.





సరదా సామెతలు

ఆకలి రుచి ఎరగదు, నిద్ర సుఖమెరగదు, వలపు సిగ్గెరగదు!

ఆ తరువాత, శంకరంగారికి చిన్నప్పటి విద్యలు జ్ఞాపకం వచ్చాయి. అక్కడే కాసేపు తారట్లాడి చూశాడు. లాభంలేక పోయింది. ఆవిడ వెయ్యి కళ్ళు పెట్టుకుని... చూస్తూ ఉందాయె. తన చిన్ననాటి కళావైదగ్ధ్యం ఈనాడు ఎందుకూ కొరగాకుండా పోయిందని విచారించాడు శంకరంగారు, ఏడెనిమిదేళ్ళ కొడుకున్నా, కాస్త తరిఫీదు ఇచ్చి ఇలాటి సమస్యలను చులాగ్గా ఎదుర్కోవచ్చు. ఉన్నవాడు పాతికేళ్ళ వాడాయె. వాడికి ఇప్పుడు టోకరా విద్య ఎలా నేర్పడం?

## నవ్వు కొమ్మచ్చి






సరసి

కాసేపు ఆలోచించి కొత్తరకం ఎత్తువేశాడు ఆయన. వీధరుగు మీద కూర్చుని కోడలు పిల్లని పిల్చాడు.

"అమ్మాయి! వంటింట చిలక్కొయ్యని నా చొక్కా పంచా ఉన్నాయిగాని, కాస్త పట్రా అమ్మా!" అన్నాడు.

కోడలు మళ్ళా రాలేదు. ఆవిడే వచ్చింది.

"మీక్కాదూ చెప్పింది... ఏమిటా కుఱ్ఱ చేష్టలు?" అని కూకలేసి వెళ్ళిపోయింది.

కోడలు విస్తుపోయింది.

భోజనాలయ్యాయి... పదకొండయింది... పన్నెండయింది...ఒంటిగంట కూడా అయినా, ఆవిడగారు కునుకు తీసేటట్లు కనబడలేదు. మళ్లా నిప్పంటించి, పిండివంటలు ప్రారంభించింది... కొడుకూ కోడలూ సాయంత్రం వెళ్ళి పోతున్నారుగదా అని.

శంకరంగారికి నిద్రరాలేదు. కాలుకాలిన పిల్లిలా తిరుగుతున్నాడు.

కొడుకు నిద్ర పోతున్నాడు.

ఆయనకో ఊహ తోచింది... వాడిచొక్కా వేసుకుంటే... పంచె లేదాయె పొడుగు పంట్లాంలే ఉన్నాయి.

శంకరంగారికి సిగ్గేసింది. అయినా సరే అని ఓ పంట్లాం తొడుక్కున్నాడు... చొక్కాలన్నీ చిత్రంగా వున్నాయి. పట్నం చొక్కాలు కాబోలు ఒకటీ బొడ్డు దిగదు- రవికెల్లా ఉన్నాయి.

అద్దంలో చూచుకున్నాడు. నవ్వొచ్చింది.

తను నవ్వేలోగానే ఇంకో రెండు గొంతులు, ఒకటి కిలకిల, ఇంకొకటి ఫెళఫెళ నవ్వాయి.


ఆ నవ్వుకి లేచిన కొడుకు కూడా పకపక నవ్వాడు. శంకరంగారికి ఒళ్ళు చచ్చిపోయినట్లయింది. దొంగతనం చేస్తూ పట్టుబడ్డట్టనిపించింది. బీరువాకింద చూశాడు, దూరిపోదామని... కోడిగుడ్డు దీపం ఉండే గూట్లోకి చూశాడు, అందులో ముడుచుకు కూర్చుందామని ఒక్క క్షణం ఆగి ముగ్గురివంకా చూశాడు. ఒక్క పెట్టున తనూ నవ్వెయ్యడం ప్రారంభించాడు.

నవ్వులయిపోయాక, తన పంచె, చొక్కా యియ్యమని అడిగాడు భార్యని.

"మీకేం మతిపోయిందా?" అందామె.

మళ్ళా అంగవస్త్రం – తువ్వాలు కట్టుకుని, అరుగు మీద కుర్చీలో చేరాడు శంకరంగారు సృష్ట్యాదినుండి ఏ పురుషుడూ దేనికి పడనంతగా విరహతాపం పడుతూ.

మూడున్నర అయింది.




సరదా సామెతలు

**కుండలో బియ్యం కుండలోనే ఉండాలి, బిడ్డలు దుడ్డు ముక్కల్లా ఉండాలి!**

రైలుకింక గంటన్నర టైముంది. ఎలా డబ్బు పుట్టించడం? వీధి వెంట ఓ కుర్రాడు వస్తున్నాడు అట్ట పెట్టిని తన్నుకుంటూ... వాడు తెలుసు శంకరంగారికి, పెద్ద ఊహ పోయింది. కుర్రాణ్ణి పిలిచాడు. తెగించాడు.

"ఒరేయ్! బాబు... నువ్వు సుబ్బారావు గారింటి కెళ్ళి అర్జంటుగా... అహకాదు, మా ఆఫీసు జవాను నాగన్నింటికెళ్ళి ఇక్కడున్నట్లుగా చిటికెలో కేకేసుకురా, నీకు రేపు గాలి పడగ కొనిస్తా!" అన్నాడు.


ఏ కళనున్నాడో వాడు సరేనని వెళ్ళాడు. మూడున్నర నుండి నాలుగుదాకా శంకరం గారి గుండెకాయ నిమిషానికి మూడువందల సార్లు కొట్టుకుంది.

నాలుగింటికి నాగన్న వచ్చి ఏం బాబూ అనగానే స్థిమిత పడింది.

"ఏవోయ్ నాగన్నా! నీకు పుణ్యం వస్తుంది. రేపు రూపాయిస్తాను కాని, వెంటనే సుబ్బారావు గారింటికెళ్ళి అర్జెంటుగా అమాంతంగా ఒక్క యాభై రూపాయలు అడిగి తెచ్చిపెట్టు. రేపు ఆఫీసుకు రాగానే ఇస్తానని చెప్పు!" అన్నాడు.

నాగన్న కళ్ళు పెద్దవిచేసి- "అంత డబ్బు నాకిత్తారా బాబయ్యా. తవరే ఒక్కడుగెల్ల రాదూ?" అన్నాడు.

"వెళ్ళదును కాని పంచె చొక్కా... దానికేంలే.




నే చెప్పాననని చెబుదూ. ఇస్తాడు."

"పోనీ సీటీ ముక్క రాసియ్యండి బాబూ!"

"చీటీ... చీటీకదూ. మరే చీటీ... అవును చీటీ... కాని కాని వీల్లేదే మా యింట్లో...నా కర్జెంటు పనుంది. నువ్వెళ్ళి చెప్పు. కావాలంటే ఆయన్నే పత్రమ్మను!" అన్నాడు శంకరంగారు కంగారుగా. లోపలికి తొంగిచూశారు. భార్య దగ్గర్లో లేదు.

పుణ్యం వుంటుందనీ, జన్మలో మేలు మర్చిపోడనీ, డబ్బు మర్నాడే ఫిరాయించేస్తాడనీ, సంగతి తాపీగా చెప్తాడనీ, పుణ్యం ఉంటుందనీ, జన్మలో మేలు మర్చిపోలేడనీ పదేపదే మరీ మరీ సుబ్బారావుకు చెప్పి ఎలాగేనా రొఖం జతపరిచి పత్రావలసిందని నాగన్నకి చెప్పి పంపాడు.

నాగన్న వెళ్ళిన క్షణంనుండి నాలుగూ నలభై ఐదు వరకూ ఆయన గుండె నిమిషానికి నాలుగు వందలసార్లు చొప్పున కొట్టుకుంది.

ఇంట్లో పిండివంటలు పూర్తై పోయాయి. మూట కట్టేసి, కొడుకూ కోడలూ ప్రయాణానికి సిద్ధమైపోయారు. భార్య పట్టుచీర కట్టేసుకుంది. కొడుకు బండి తీసుకురావడానికెళ్ళాడు. ఇంకో పదినిమిషాల్లో అంతా రైలుకి బయల్దేరుతారు.


నాగన్న సుబ్బారావు ఇంటికి వెళ్తాడా? వెళ్తే ఆయన ఉంటాడా? ఉంటే డబ్బిస్తాడా?... ఇచ్చినా, అది తనకి వేళకి అందుతుందా?... అది భార్య కంట పడకుండా ఉంటుందా? కొడుకుకి కష్టం ఆదుకుని శంకరంగారు ఆదర్శ పితగా నిరూపించుకుంటాడా?

గుమ్మంలోకి బండి వచ్చేసింది. సామాను పెట్టేస్తున్నారు, టైము చూసుకుని, శంకరంగారి భార్య ఆయన పంచె చొక్కా కండువా ఇచ్చేసి కట్టుకోమంది. శంకరంగారు కదల్లేదు. తను లోపలికివెళ్తే ఈలోగా కొంప మునుగుతుందని భయం. భార్య గదమాయిస్తోంది.

"మెడ బెణికింది. అర్జెంటుగా కాసిని నీళ్ళు కాచు. కాపడం పెట్టాలి!" అన్నాడాయన హఠాత్తుగా బాధపడుతూ.

ఆవిడకి జాలేసింది.

"పొద్దుట్నుంచి ఒక్కరూ ఆ పడక కుర్చీలోనే




సరదా సామెతలు

చెవిటి వాడి ముందు శంఖం ఊదితే... అది కొరకడం నీవల్ల, మీ తాత వల్ల కాదు అన్నాడట!

కూర్చున్నారాయె, బెణకదూ మరి?" అంటూ లోపలికి వెళ్ళి కుంపటి రాజేసింది.

ఈలోగా నాగన్న సుబ్బారావింటికి వెళ్ళాడు. సందేశం అందజేశాడు. కాషియర్‌గారికి అప్పిచ్చినా పువ్వుల్లో పెట్టి మళ్ళీ ఇవ్వగలరన్న ధీమాతో సుబ్బారావుగారు ఏభైరూపాయలూ నాగన్నకిచ్చి పంపాడు. నాగన్న వాయువేగ మనోవేగాలతో వచ్చి, శంకరంగారికి రొఖం అందించాడు.

"నా కిత్తానన్న రూపాయేది బాబూ?"

"రేపు రేపు రేపు. లేదు లేదు చిల్లర లేదు. రేపు రెండు. రేపు రెండిస్తా- పద పద పద!" అంటూ శంకరంగారు ఆదరా బాదరా డబ్బా పంచె, చొక్కా పట్టుకుని పడమటింట్లో కెళ్ళి పోయి తలుపేసుకున్నాడు.

✦✦✦

రైలొచ్చింది. నలుగురూ ఎక్కి కూర్చున్నారు అక్కడ కూడా శంకరంగారికి స్వేచ్ఛ లేక పోయింది. భార్య ఒకపక్క కోడలికి నీతులు నూరిపోస్తూనే తనని ఓ కంట కనిపెడుతోంది.

"అత్తయ్యా! మా అమ్మలేని కొరత తీర్చారు మీరు ఈ ఒక్క రోజులోనూ. మా పిన్ని ఇంత ఆప్యాయంగా నన్నెన్నడూ చూడలేదత్తయ్యా. మీరు మా వూరు రావాలి... నెల్లాళ్ళపాటు ఉండాలి!" అంది కోడలు హఠాత్తుగా.

శంకరంగారి భార్య ఉక్కిరి బిక్కిరై పోయింది.

మెటికలు విరుచుకుని- "నా తల్లే!" అంది ఉప్పొంగే ప్రేమతో. ఒక్కక్షణం ఆగి-"ఏవండీ! కోడలికి పువ్వులు కొనిద్దామనేనా లేదుగదా. వేళైనట్లుంది. చటుక్కున వెళ్ళి కాస్త దవనం మరువం... నాలుగు చేమంతిపువ్వులూ... పట్రండి!" అంటూ ఓ పావలా తీసి ఇచ్చింది.

శంకరంగారు ఎగిరి గంతేశాడు.

"నువ్వుకూడా వెళ్ళరా! ఆయన బేరంచేస్తే వాడిన పువ్వులే వచ్చేది!" అందావిడ.

"దారా నాన్నా!" అన్నాడు శంకరంగారు విడుదల అయిన ఖైదీలా.

పువ్వులు కొన్నాక, అంగీజేబులో నుంచి ఏభైరూపాయలూ తీసి కొడుకు జేబులో పెట్టాడు. "భద్రం నాయనా, కోడలికి చెప్పకు. అవసరానికుంచుకో, ఇంతకన్నా ఏం చేయలేక పోయాను. తాపీగా పంపుతానులే!" అనేసి కొడుకు జవాబు వినకుండానే రెక్కపట్టుకొని రైలుపెట్టె దగ్గరికి ఈడ్చుకొచ్చేశాడు.


రైలు కదిలింది. రతీ మన్మధులు చెన్నపట్నానికి, పార్వతీ పరమేశ్వరులు స్వగృహానికి బయల్దేరారు. ఒంటెద్దుబండిలో జేరగిలబడి కూర్చుని- "అబ్బాయి మొహం... అణా ఇద్దేనంతయింది. బయల్దేరినపుడు వెనకనించి డబ్బు పంపుతానన్నారు కాబోలు. అవేం వల్ల కాదు!" అందావిడ హేళనగా.


శంకరంగారు ధీమాగా నవ్వాడు.

"కోడలు పిల్ల మొహం కలకల లాడుతూ, కనబడింది. ఏమిటి సంగతి?... తెగించి ఓ పావలా చేతులో పెట్టి గుప్పిటమూసి, జంతికలు కొనుక్కోమన్నావా?" అన్నాడు.

"పిల్లలు అవస్థ పడతారని నాకూ తెలుసు. అక్కడికి మీకే ప్రేమ ఉన్నట్లు నిన్నా ఇవాళా నా ప్రాణం తీశారు కాని, పావలా ఏం కర్మం, నిన్న మీరడిగిన యాభైరూపాయలూ, మిమ్మల్ని పువ్వులికి పంపినపుడు పిల్లచేతిలో పెట్టి గుట్టుగా దాచుకోమని చెప్పాను. అబ్బాయికి ఈ సంగతి రాయబోకండి. రేపే తగలేస్తాడు" అందావిడ విలాసంగా.

"అబ్బే! నేను రాసినా వాడలా అడగడులే!" అన్నాడు శంకరంగారు గుంభనగా.




అప్పు ఇచ్చిన వాడు బాగుకోరును... తీసుకున్న వాడు చెడు కోరును!
సరదా సామెతలు

# రాఖీ భాయ్!



నల్లపాటి సురేంద్ర
9490792553

**రాఖీ పౌర్ణమి వచ్చింది... సూర్యకి ఒకరు ఇద్దరు కాదు... అయిదుగురు అక్కలు, అయిదుగురు చెల్లెలున్నారు. ఇందులో ఒకరు మాత్రమే సొంత అక్క! మిగతా వాళ్లంతా తనతో చదువుకున్నవాళ్ళు, కోచింగ్‌లో పరిచయమైనా వాళ్ళు, పక్కింటి వాళ్ళు, ఊరిలో వాళ్ళు! ఇంతమందితో రాఖీ కట్టించు కోవడం వెనుక ఒక కథ ఉంది. అదేమిటో తెలుసుకుందాం!...**

సూర్య ఎప్పుడూ నవ్వుతూ ఉండటం, అందరినీ కలుపుకొని వెళ్ళటం వలన ప్రతి ఒకరు తమ్ముడు అనో... అన్నయ్యా అనో పిలవడంతో... సూర్య కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అక్క, చెల్లి అని పిలిచేవాడు. అలా వారంతా అక్కా చెల్లెల్లు అయిపోయారు. ఇంత వరుకు బాగానే ఉంది కానీ రాఖీ పౌర్ణమి వస్తేనే సూర్యకి ఇబ్బందులు తప్పట్లేదు. ఎందుకంటే అందరి దగ్గరకి తనే వెళ్తాడు వారికి ఇబ్బంది లేకుండా. అందుకే అందరూ మా దగ్గరకి ముందు రావాలి, మా ఇంటికి ముందు రావాలని ప్రతి అక్క చెల్లి ఫోన్ చేసి-'అధిక అభిమానం' చూపిస్తూ ఉంటారు.

ముందుగా 'సొంత' అక్క మంగమ్మ దగ్గరకి వెళ్ళడానికి బయలు దేరుతుండగా అక్క నుండి ఫోన్ వచ్చింది.

"తమ్ముడూ! ఉదయం పది గంటలకు రాఖీ ముహూర్తం తగిలింది అప్పటి వరకు ఇంటికి రాకు శుభ ఘడియలప్పుడే రాఖీ కట్టాలి!"

"అది కాదే అక్క... నువు ఉండేది వైజాగ్ నేను అందరి దగ్గరకి వెళ్ళాలి! ఒకరేమో తుని మరొకరు విజయనగరం. ఇప్పుడు మొదలు పెడితే గానీ అటు ఇటు చేరుకోలేము!"

ఆ మాటకి మంగమ్మ కోపంగా "అంటే.. నీకు నా కన్నా వాళ్ళే ఎక్కువా?..." అంటూ ఫోన్ పెట్టేసింది. మళ్ళీ ఒక అరగంట ఫోన్ చేస్తే గాని తీయలేదు. నువ్వే నా బంగారం అక్క అంటూ బ్రతిమాలు కుంటేనే గానీ మంగమ్మ కరుణించలేదు.

రాఖీ కట్టింది.

"అక్కా! కొత్తగా మార్కెట్లోకొచ్చిన చపాతి మిషన్ కొన్నాను... నీ కష్టం చూడలేక... ఎలా ఉంది?"

"అది నువ్వే ఉంచుకో తమ్ముడు! నీకు పెళ్లి అయితే నీ భార్యకి ఉపయోగపడుతుంది!" అని ముఖం తిపేసింది వెంటనే .

సూర్యకి మైండ్ బ్లాక్ అయింది- "ఇది సూపర్ టెక్నాలజీ చపాతీ మిషన్ అక్కా!... చాలా బాగుంటుంది!" అని ఎంత చెప్పినా మంగమ్మ వినలేదు.

"ఇంక బయల్దేరు తమ్ముడు! ఇంకా ఉన్నారు కదా మీ అక్కచెల్లెలు వాళ్ళకి ఇచ్చేయ్! ఎందుకంటే నీకు 'వాళ్ళే' ఇష్టం కదా?"

"ఇదిగో ఈ రెండు వేలు ఉంచు! అని చెప్పి బుజ్జగించి, ఈ చపాతి మిషన్ కూడా నువ్వే ఉంచుకో" అని సముదాయించి బయట పడ్డాడు.

అక్కడ నుండి వనజ ఇంటికెళ్ళాడు... అప్పుడు వనజ లేదు...

వాళ్ళాయన "మీరు వస్తున్నారని స్వీట్లు కొనడానికి వెళ్ళింది!" అని చెప్పాడు. గంట గడిచినా రాలేదు. సమయం అయిపోతుంది.


ఫోన్ల మీద ఫోన్లు వస్తున్నాయి- "మా ఇంటికి ఎప్పుడు వస్తావు?... మా ఇంటికెప్పుడు వస్తావు?" అంటూ!

అందరికీ సరైన సమయం చెప్పలేక 'వస్తా వస్తా' అంటూ చెబుతున్నాడు సూర్య.

అప్పుడే లోపలికి అడుగు పెట్టిన వనజ- "అన్నయ్యా!" అంటూ గట్టిగా పిలిచింది.

"ఎం చెల్లెమ్మా!... ఇంత లేట్ అయింది? చాలామంది దగ్గరకి వెళ్ళాలి కదా?"

"నీ కోసమే తిరిగాను అన్నయ్య! ఇక్కడ ఎక్కడా స్వీట్లు లేవు... పక్క ఊరికెళ్లి తెచ్చాను నీకు ఇష్టమని ఎర్ర రంగు లడ్డులు!" చెప్పి బాక్స్‌లో ఉన్న ఒక స్వీట్ తినిపించి బాక్స్ వంటింట్లో పెట్టి, రాఖీ కట్టింది.




సరదా సామెతలు

చిన్న వెండి కాయిన్ బహుమతిగా ఇచ్చాడు సూర్య.

"అన్నయ్య ఏమి అనుకోవద్దు! నీకు ఏ టిఫిన్ ఇష్టమో నాకు తెలియదు... అందుకే చెయ్యలేదు! భోజనానికి ఉండవు కదా అందుకే వండలేదు!" అని చెప్పింది వనజ.

సరే అంటూ బయటపడ్డాడు సూర్య!

✦✦✦

టాప్ సిస్టర్ సౌమ్య ఇంటికి వెళ్ళడానికి బస్ ఎక్కబోయాడు.. ఇంతలో సౌమ్య ఫోన్ చేసి "అన్నయ్యా ఎక్కడ ఉన్నావు?" అడిగింది.

"మీ ఇంటికే వస్తున్నా!... ఇప్పుడే బస్ ఎక్కాను!"

"అన్నయ్యా! అర్జెంట్‌గా బస్ దిగి అనకాపల్లి రైల్వేస్టేషన్‌కి వచ్చేయ్! నేను ట్రైన్‌లో ఉన్నాను రాజ మండ్రి వెళ్తున్నా. నీకు రైల్వే స్టేషన్‌లోనే రాఖీ కట్టేస్తాను. తొందరగా రా అన్నయ్యా దువ్వాడ దాటేసింది!

రన్నింగ్ బస్‌లో నుండి దూకేశాడు. బొక్క బోర్లా పడ్డాడు.

మళ్ళీ సౌమ్య ఫోన్ చేసి–"అన్నయ్య వచ్చేశావా?..." అనకాపల్లి దగ్గరకి వచ్చేసింది ట్రైన్! సూర్య నొప్పులు భరించ లేక ఆటో దగ్గరకి వెళ్ళాడు.

"రైల్వేస్టేషన్ కా?"

"పదిమంది వస్తే వెళ్లి పోదాం సార్! కూర్చోండి!" అన్నాడు ఆటోబాస్.

"అంత టైం లేదు!" అన్నాడు సూర్య.

"బేరం అయితే వస్తా!"

"సరే పదా!" అన్నాడు సూర్య.

రెండు నిమిషాలలో తీసుకువచ్చాడు.

యాభై చేతిలో పెట్టాడు సూర్య.

"ఏమిటీ యాభైయా రెండు వందలు!" అన్నాడు ఆటోవాడు సూర్య అర్జెన్సీ గ్రహించి.

రెండు వందలు ఇచ్చి పరుగులెత్తాడు.

సౌమ్య ట్రైన్‌లో నుండి దిగడం రాఖీకట్టడం గిఫ్ట్ తీసుకోవడం మళ్ళీ ట్రైన్‌లో వెళ్లి పోవడం క్షణాల్లో జరిగిపోయింది.

✦✦✦

తర్వాత 'లక్కీ సిస్టర్' రోజా అక్క ఇంటికి బయలుదేరాడు.

"రారా తమ్ముడు! ఎండలో బాగా అలసి పోయినట్లు ఉన్నావు!... ఇదిగో ముందు ఈ స్వీట్ తిను!" అంటూ ఇచ్చింది.

"అక్కా! ఏమిటి ఈ స్వీట్!"

"పర్వాణం తమ్ముడు!"

"మరి ఏమిటి ఫెవికల్‌లా ఉంది."

"తమ్ముడూ యూ ట్యూబ్‌లో అలానే ఉంది మరి!"

ఆవురావురంటూ తినేశాడు.

వెంటనే కడుపులో గడ బిడ మొదలయింది.

"తమ్ముడూ నీకేదో ప్రాబ్లెమ్‌లా ఉంది" అని వెంటనే రాఖీ కట్టేసింది.


పొట్ట మీద చెయ్యి పెట్టుకుని బయటికి వచ్చాడు.

✦✦✦



సరదా సామెతలు

ఇచ్చే వాడికి పత్రము వద్దు... చచ్చేవాడికి మందూ వద్దు!




తరువాత పవర్ ఫుల్ సిస్టర్ పావని ఇంట్లోకి అడుగు పెట్టాడు.

"అన్నయ్య! రాఖీ కట్టిన తర్వాత గిఫ్ట్ ఇస్తారా?... గిఫ్ట్ ఇచ్చాకా రాఖీ కడతారా?"

సూర్య కోపంగా చూసాడు.

"ఆc! అన్నయ్యా తెలుసు తెలుసు!" అంటూ రాఖీ కట్టింది.

సూర్య గిఫ్ట్ ఇచ్చాడు. క్షణంలో గిఫ్ట్ ఓపెన్ చేసింది. వెండి గ్లాస్ చూడగానే ముచ్చట పడి, వెంటనే ఫోటో తీసి స్టేటస్‌లో పెట్టేసింది.

✦✦✦

మాధవి అక్కకి ఫోన్ చేసాడు సూర్య.

"తమ్ముడు దగ్గరలోనే ఉన్నావా? అయితే వచ్చేయ్ తమ్ముడు!" అంది.

సూర్య రాగానే మాధవి భర్త–

"బాగున్నారా!" అంటూ తన రూంకి వెళ్లి మాధవితో... "నీ దగ్గర ఉన్న రాఖీల్లో తక్కువ రేట్‌ది కొన్నా కదా అది కట్టు ఈ తమ్ముడుకి! ఎక్కువ రేట్ ది మీ సొంత తమ్ముడుకి కట్టు నీకు అసలే కంగారు ఎక్కువ... ఇంట్లో ఉన్న జీడిపప్పు లడ్లు మా అక్కల కోసం తెచ్చాను. అవి పెట్టకు కావాలంటే పప్పుండలు పెట్టు... అసలే నీకు కంగారు ఎక్కువ!" అంటూ పదే పదే చెప్పడంతో సూర్య విన్నాడు.

అక్కడ తొందరగా రాఖీ కట్టించుకుని బయట పడ్డాడు.

✦✦✦

మధ్యాహ్నం అయింది. ఆకలి వేస్తోంది... హోటల్‌లో భోజనం చేద్దాం అనుకునేలోగా... 'చెల్లి దేవిక' ఫోన్ చేయడంతో... "ఇదిగో... వస్తున్నాను!" అంటూ బయలుదేరాడు.

ఇంటికి చేరగానే దేవిక వచ్చి... "లోపలికి రా అన్నయ్య!" లోపలికి ఆహ్వానించింది!"

"నీకు రాఖీ కట్టిన వెంటనే తెలిసిన బంధువుల దగ్గరకి, ఊర్లో 'చెల్లి' అని పిలిచిన వాళ్ళ దగ్గరికి దేవిక వెళ్ళాలి!" అని వేదిక అమ్మగారు అనగానే– "సరే నీకు చాలా పనులు ఉన్నట్లు ఉన్నాయి తొందరగా రాఖీ కట్టేయ్!" అని... కట్టించుకుని అక్కడ నుండి వచ్చేశాడు.


✦✦✦

ఆ తర్వాత 'శిరీష' అక్క దగ్గరకి ప్రయాణం.

'కొత్త వలస స్టేషన్ నుండి తిన్నగా వస్తే అక్కడ గోవిందా సూపర్ మార్కెట్ ఎదురుగా మా ఇల్లు!' అన్న శిరీష మాటలు మననం చేసుకుంటూ... సూర్య నడుస్తుంటే దారిలో రెస్టారెంట్‌లు నూడిల్స్ కనబడుతూ ఉంటే నాలుక ఒకటే నస పెడుతుంటే... 'అభిమానం అనుబంధం' ముఖ్యం అనుకుంటూ నడిచాడు.

ఇంట్లోకి అడుగు పెట్టగానే– "తమ్ముడు! నేను రాఖీ కొనలేదు... కొందాం కొందాం... అనుకుంటూ మర్చిపోయాను ఇప్పుడు నువు రాగానే గుర్తు వచ్చింది. సమయానికి బావ కూడా లేరు. నా దగ్గర బండి లేదు. రోడ్డు చివర్లో రాఖీలు అమ్ముతారు. నువు ఏమనుకోకుండా రెండు రాఖీలు తెచ్చి పెట్టు! మరో తమ్ముడు కూడా వస్తానన్నాడు!"

రాఖీలు తెచ్చేసరికి సూర్య పూర్తిగా నీరసించి పోయాడు.




సరదా సామెతలు

కడుపుతో ఉన్నమ్మ కనక మానునా? వండినమ్మ తినక మానునా?

రాఖీ కట్టించుకుని అక్కడ నుండి బయల్దేరాడు భార్గవి ఇంటికి.

✦✦✦

భార్గవికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తక పోయేసరికి... తను లేదేమోననుకుని 'మెగా సిస్టర్' అన్నపూర్ణ ఇంటికి బయలు దేరాడు.

ఉదయం నుండి సరైన తిండి లేక నీరసం ఎక్కువయింది నడవలేని పరిస్థితికి వచ్చేశాడు.

బస్‌లో సీట్లు ఖాళీ లేక తప్పని పరిస్థితిలో నిలబడే ప్రయాణం చేశాడు. కాంప్లెక్స్ రాగానే దిగాడు.

చుట్టూ చీకటి, వీధి లైట్‌లు కూడా లేవు. అప్పుడు పదకొండు దాటింది. ఒక కుక్క వెంట పడింది. ఆ కుక్క నుండి తప్పించుకుని, వాళ్ళ అపార్ట్‌మెంట్‌కి చేరుకున్నాడు.

"ఎవరు నువ్వు? ఈ చేతి నిండా రాఖీలు ఏమిటి?" అన్నాడు వాచ్‌మెన్ అనుమానంగా!

"నేను రాఖీభాయ్!... ఈ అపార్ట్‌మెంట్‌లో ఉన్న మా అక్క దగ్గరకి..." అంటూ చెబుతూ ఉన్నా పట్టించుకకుండా... "ఎవరక్కడా?... "ఎవరో రాకీ భాయ్ అంటా!... పెద్ద గూండా అంటా!... తొందరగా రండి!" అని అరవగానే చుట్టూ మిగతా వాచ్‌మెన్‌లు వచ్చి సూర్య మాటలు పట్టించుకోకుండా ఉతికేసారు.

చివరికి అన్నపూర్ణ ఏమిటి ఏదో గోలలా ఉంది... అని కిటికీలో నుండి చూస్తే సూర్య కనిపించే సరికి గబ గబా మెట్లు దిగి వచ్చింది.

"వాచ్‌మేన్! వాడు మా తమ్ముడు!!..."

## సెల్ ఫోన్ల వెతలు



పసిపాప మొదలు...
పండు ముసలి వరకు...
చెరవాణీల చెరలలో అంతా బందీలై....
ఎవరి లోకంలోవారు విహరిస్తున్నారు.
పిల్లలు సరదా ఆటల్లో...
పెద్దలు ఏవేవో వ్యవహారాల్లో...
విశ్వాన్ని వింతగా అరచేత చూపగా
సెల్‌ఫోన్ల ఆసరా అనివార్యమైనాయి.
అనుబంధాలు ఆవిరై...
వాత్సల్యాలు కనుమరుగై...
ప్రేమాభిమానాలు కూలిన గోడలై...
మనుషులు చేరువలో నున్న,
అంతరంగాలు మాత్రం
అనంత దూర తీరాల్లో....
అంతులేని అఖాతాలు,
సృష్టిస్తున్నావీ చెరవాణీలు.
మెదడుకు పట్టిస్తున్నా
వెన్నెన్నొ చెదలు....
అవి దులప రాని పెను బూజులు....
ఏనాడు తీరునో ఈవెతలు?...
కాలమేచెప్పాలి దీనికి జవాబులు!

-పల్ల పరిశి నాయుడు.

"అవునా మేడం! ఏదో ఆలీభాయ్... రాకీ భాయ్... అంటేనూ మాకు భయమేసింది!"

"అది రాకీ భాయ్ కాదు... రాఖీ భాయ్!" అని సూర్య చెయ్యి చూపించాడు.

కుయ్యోమొర్రో అంటూ ఇంట్లోకి అడుగు పెట్టాడు. రాఖీ కట్టింది!

"సరే అక్కా! నేను బయల్దేరుతాను!"

"ఒక నిముషం తమ్ముడు! మరేం లేదా?"

"ఇంకేం ఉంటాయి అక్కా!... బాగా లేట్ అయింది! ఉదయమే డ్యూటీకి వెళ్ళాలి!"

"చూడు తమ్ముడు ఇంకేం లేదా!?"

"ఓ... గుర్తుకొచ్చింది అక్కా! ఇదిగో గిఫ్ట్!... పిల్లలకు చాక్లెట్స్!"

"థాంక్స్ తమ్ముడు!.." చెప్పడంతో సూర్య బయటకి వచ్చేశాడు.


కానీ అప్పటికే అక్కడో కుక్క సూర్య కోసమే ఎదురు చూస్తూ ఉంది. సూర్య తప్పించు కోలేక పోయాడు... రెండు మూడు చోట్ల గాట్లు, కాట్లు పడినా బాగానే తప్పించుకుని కాంప్లెక్స్‌కి చేరుకున్నాడు.

'ఆకలి దప్పులతో కుక్క కాట్లతో రాఖీ వేడుక గుర్తుండి పోయేలా ముగిసింది!' అని వాట్స్ అప్‌లో స్టేటస్ పెట్టుకున్నాడు.

'నువు సూపర్ తమ్ముడు'... 'నువు సూపర్ అన్నయ్యా'....'నువు రాఖీభాయ్!'...అంటూ రిప్లైలు వచ్చాయి.

నవ్వే ఓపిక లేకున్నా ఒక నీరసం నవ్వు నవ్వి...తను ఎక్కాల్సిన బస్ ఎక్కాడు.


## కొత్త పుస్తకం!




1996 నుండి రచనా వ్యాసాంగంలో ఉంటూ, ఎక్కువగా జోకులను రాసిన రచయిత- **శ్రీ షేక్ అస్లాం షరీఫ్.** వివిధ పత్రికలలో ప్రచురించబడిన 108 జోకులతో ఈ **'నవ్వులే నవ్వులు'** జోకుల సంపుటిని తీసుకొచ్చారు. 40పేజీలతో వెలువడిన ఈ జోకుల పుస్తకం హాస్య ప్రియులను తప్పకుండా అలరిస్తుంది.

**పుస్తకం వెల: రూ.40/-లు మాత్రమే** (కొరియర్ చార్జీలు అదనం)


**ప్రతులకు:** అస్లాంగోరి ప్రచురణలు, ఇం.నెం:5-104, శాంతి నగర్-509126 జోగులాంబగద్వాల్ జిల్లా

**ఫోన్: 9441167616**


సరదా సామెతలు

**ఆవులింతకు అన్న ఉన్నాడు కానీ... తుమ్ముకు తమ్ముడు లేడు!**

1




మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని పరిచయం చేస్తున్న కొత్తశీర్షిక!

**జయదేవ్**

జననం – 1940, కడపలో.

స్కూల్, కాలేజీ, చదువులు – చెన్నైలో.

ఉద్యోగం– చెన్నై,సర్ త్యాగరాజ కాలేజీలో జువాలజీ ప్రొఫెసర్‌గా పని చేసి, 1998లో ఉద్యోగ విరమణ తరువాత హైదరాబాదులో హార్ట్ యానిమే షన్ అకాడమీకి ప్రిన్సిపల్‌గా, కలర్ చిప్స్‌లో క్రియేటివ్ డైరెక్టర్‌గా 2004 దాకా పని చేశారు.

మొదటి కార్టూన్ 1959లో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురితమైంది. ఇప్పటిదాకా తెలుగు, తమిళ, ఇంగ్లీష్ పత్రికలలో 45000 దాకా వీరి కార్టూన్లు ప్రచురితమైనాయి. జాతీయ, అంతర్జాతీయ కార్టూన్ ఎక్సిబిషన్లలో, పోటీల్లో బహుమతులు పొందారు. బాపు గారితో కలిసి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యార్థులకు వీడియో పాఠాలు చేసే అవకాశం దొరికింది.


తెలుగు ప్రముఖ కార్టూనిస్టులలో మొదటి పదిమంది కార్టూనిస్ట్‌లలో జయదేవ్ గారి పేరు ఉంటుంది. ప్రథమ బాపు రమణ పురస్కార గ్రహీత.


నేటితరం కార్టూనిస్టులకు మార్గదర్శకంగా నిలుస్తూ, సామాజిక మాధ్యమాల్లో కార్టూన్లు గీయడాన్ని ప్రోత్సహిస్తూ సలహాలు అందిస్తూ, తెలుగు కార్టూన్ శతసంవత్సరం వైపు పయనం సాగిస్తున్నారు.


ప్రచురించిన పుస్తకాలు: జయదేవ్ కార్టూన్లు, ది బెస్ట్ ఆఫ్ జయదేవ్ కార్టూన్లు, గ్లాచ్యు మీచ్యూ.


ఈ మధ్యనే వీరి శ్రీమతి రాజలక్ష్మిగారి పేరిట **జయదేవ్ రాజలక్ష్మి కార్టూన్ అకాడమీ** స్థాపించి, మొదటి ప్రయత్నంగా ప్రముఖ కార్టూనిస్టు గోపాలకృష్ణగారి కార్టూన్ సంకలనం ప్రచురించారు.

శ్రీ జయదేవ్‌గారు మరిన్ని మంచి కార్టూన్లతో కార్టూన్‌ప్రియులను మరింత అలరించాలని హాస్యానందం కోరుకుంటోంది.










ఎఫ్‌బీ.. వాట్సాపులు.. వాడ్డం మానేశాక
.. ఎంత హాయిగావుందో చూశావ్?!
Jayadev





ఆమె తెలుగు పండిట్! మన ఇంగ్లీష్ మందులు పని చెయ్యవేమో డాక్టర్ గారూ...!
Jayadev


జయదేవ్

గాంధర్వ వివాహం చేసుకున్నాం నానా..!
రాక్షస వివాహం చేసుకొని పోయారూ.. మాకు సరిపోయేదే..
Jayadev

ఏమండో.. నా ఫోను కనిపించుట లేదు..
జయదేవ్


ఈ పిల్లాడు మనప్రశ్నలకి ఠప ఠపమని సమాధానా లిచ్చేస్తున్నాడే..
నేనెలా పడగొడ్తానో.. చూడండే!
ఏదీ.. సుమతీ శతకంలో ఓ పద్యం చెప్పూ చూద్దాం..?
అడిగిన జీతంబియ్యని మిడిమేలపు దొరనుగొల్చి మిడుకుటకంటెన్ వడిగల యెద్దుల గట్టుక మడిదున్నుక బ్రతుకవచ్చు మహిలో సుమతీ..
Jayadev

# నవ్వులాట

గాంధీ మనోహర్, 98490 51846

## లేటెస్ట్ ప్రేమికులు

**కొం**డబాబు... ఓ కుగ్రామం నుండి సూట్ కేసులో మూడు జతల బట్టలు పెట్టుకుని హైదరాబాద్ వచ్చాడు. ఇక్కడే ఏదో ఒకటి సాధించి తన ఊరి వాళ్ళకి తనేంటో తెలిసేలా చేయాలని డిసైడ్ చేసుకున్నాడు.




వన్ ఫైన్ డే అనసూయ అనే అమ్మాయి కొండబాబుకు పరిచయం అయింది. ఇద్దరికీ పెద్దగా పనులు లేకపోవడం వల్ల వీలున్నప్పుడల్లా ప్రేమించుకుంటూ వుండేవాళ్ళు.

అంతే కాకుండా ఇద్దరూ దారిద్ర్య రేఖకు దిగువ భాగాన వున్న ఫ్యామిలీకి చెందిన వాళ్ళు కావడంతో వీళ్ళ దగ్గర పది రూపాయలు కూడా ఉండేది కాదు. దాంతో పబ్బులకు, మల్టీప్లెక్స్‌లకు వెళ్ళకుండా టిక్కట్టు లేని పార్కులకు వెళ్లి తమ ప్రేమని ఒకరికొకరు వ్యక్తం చేసుకునే వాళ్ళు. ఇలా అప్పనంగా రెండేళ్ళు గడిచిపోయాయి.

ఈ టూ ఇయర్స్‌లో వీళ్ళు ఎక్సెల్ లవర్స్‌గా రూపాంతరం చెందారు. ఎక్సెల్ లవర్స్ అంటే దేవదాసు, పార్వతిలకు నెక్స్ట్ లెవల్ అన్న మాట.

ఇలా వాళ్ళు ప్రేమించుకుంటూ వుండగా... కొండబాబు వాళ్ళ నాన్న శక్తికి మించి చీపు లిక్కర్ తాగడంతో ఆరోగ్యం మొరాయించింది. దాంతో హాస్పిటల్ బెడ్ ఎక్కాడని తెల్సింది. ఆ కారణంగా కొండబాబు తన స్వగ్రామం వెళ్ళాల్సి వచ్చింది. కొండబాబు తనని వదిలి వెళ్ళిపోతున్నందుకు పాలకు ఆకలిగొన్న చంటి బిడ్డలా అనసూయ లబ లబ ఏడ్చింది. వారం రోజుల్లో తిరిగి వచ్చేస్తానని అనసూయను ఓదార్చి వెళ్ళాడు కొండబాబు.

కొండబాబు తన ఊళ్ళో వున్నా ప్రతి రెండు నిముషాలకొకసారి అనసూయకు ఫోన్ చేసి మాట్లాడేవాడు. అయినా అనసూయ ఈ ఎడబాటుని భరించలేక విలపించేది.

కొండబాబు డాడీకి ఆరోగ్యం అవసాన దశలో ఉండడంతో, వారం గడిచినా హైదరాబాద్ తిరిగి రాలేకపోయాడు. తన తండ్రి బాగోగులు చూసుకుంటూ తమ ఊరివాళ్ళ మెప్పు పొందుతున్నాడు.

ఇక్కడ వున్న అనసూయ విషయం లో ఓ ఘటన చోటుచేసుకుంది. అనసూయ రెండు జడలు వేసుకుని స్కూల్లో చదువుకునే రోజుల్లో సూరజ్ అనే వాడు తన క్లాస్‌మేట్. అప్పుడు ఒక పుల్ల ఐస్ కొనుక్కొని దాన్నే ఇద్దరూ జుర్రుకుని తినేవాళ్ళు.

ఆ తర్వాత కొన్నాళ్ళకు సూరజ్ నాన్న చిత్తు పేపర్ల వ్యాపారం చేసుకుని బతకాలని ముంబాయికి తన ఫ్యామిలీతో ఉడాయించాడు.

ఇరవై ఏండ్ల అనంతరం అనసూయను సూరజ్ అనుకోకుండా మళ్ళీ ఇప్పుడు కలిశాడు. తన నాన్న చేసిన చిత్తు పేపర్ల బిజినెస్ వల్ల సూరజ్ కోట్లకు అధిపతి అయ్యాడు. తన చేతికి వున్న వాచీ కాస్టే రెండు కోట్లు. ఇది తెల్సుకున్న అనసూయ తన బాయ్‌ఫ్రెండ్ కొండబాబుని విస్మరించి ఇమ్మీడియట్‌గా సూరజ్‌కు లవ్ ప్రపోజ్ చేసింది.

సూరజ్ కూడా వెనకా ముందు ఆలోచించకుండా అనసూయ ప్రేమను యాక్సెప్ట్ చేశాడు.

ఇది దరిమిలా ఇద్దరూ కల్సి శ్రమ అనుకోకుండా ఓపిగ్గా బెంజి కార్లో పబ్బులకు, మల్టీప్లెక్స్‌లకు చెడ తిరిగారు. సూరజ్ ప్రేమలో పడి కొండబాబు ఫోన్ కాల్స్‌కు రెస్పాండ్ కావడం మానేసింది అనసూయ.

అనసూయకు కొండబాబు ఎన్ని సార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయక పోవడంతో హాస్పిటల్లో వున్న తన నాన్నని ఆయన కర్మానికి ఆయనని వదిలేసి హైదరాబాద్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు.


సూరజ్ అనే వాడితో అనసూయ తిరుగుతోందని... విశ్వాసనీయ వర్గాల ద్వారా తెల్సుకున్న కొండబాబు మైండ్ మటాష్ అయిపోయింది.

వెళ్లి అనసూయను నిగ్గదీసి అడిగాడు కొండబాబు.

అనసూయ తను సూరజ్‌తో తిరుగుతున్న ఉదంతం నిజమేననీ, అందుకు ఓ చిన్న లాజిక్ వుందని చెప్తూ... 'మనిద్దరికీ ఒకరిమీద ఒకరికి పిచ్చి ప్రేమ వుంది. మనలాంటి లోయర్

సరదా సామెతలు

ఊళ్లో పెళ్లికి కుక్కల హడావిడి!




మిడిల్‌క్లాస్ ఫ్యామిలీ వాళ్లకు కేవలం ప్రేమ వుంటే సరిపోదు. బతకడానికి డబ్బు కూడా కావాలి. అంచేత నేను సూరజ్‌ని పెళ్లి చేసుకుంటాను... కొన్నాళ్ళకు ఏదో విధంగా విడాకులు తీసుకుని వచ్చేస్తాను. దాంతో సూరజ్ ఆస్తిలో నాకు షేర్ వస్తుంది. అప్పుడు దాంతో మనిద్దరం హ్యాపీగా బతికేయొచ్చు' అని చెప్పడంతో కొండబాబు ఫస్టాఫ్‌లో వద్దన్నా చివరికి కన్విన్స్ అయి... 'గో ఎహెడ్' అన్నాడు.

సూరజ్, అనసూయలకు పెళ్లి జరిగింది.

ఇద్దరూ హ్యాపీగా వున్నారు.

సూరజ్‌కు డివోర్స్ ఇచ్చేసి సగం ఆస్తి పట్టుకొచ్చేయమని... గంట గంటకూ ఫోన్ చేస్తూ అనసూయను ఏపుకు తింటూ వున్నాడు కొండబాబు.

సూరజ్ తనని బాగా చూసుకుంటూ వుండడంతో కొండబాబుని పట్టించుకోవడం మానేసింది అనసూయ.

ఈ రోజుల్లో కొంతమంది అమ్మాయిలు ఇలాంటి చీటింగ్ చేస్తారని ముందుగానే పసిగట్టిన కొండబాబు ఓ పని చేశాడు.

ఎప్పుడైనా అవసరానికి పనికొస్తుందని అనసూయని తను ముద్దు పెట్టుకుంటూండగా, సీక్రెట్‌గా తన మొబైల్ కెమెరాతో రికార్డ్ చేసుకుని పెట్టుకున్నాడు.

ఆ వీడియోని అనసూయకు వాట్స్ అప్ చేసి 'ఈ వీడియో గానీ నీ మొగుడికి పంపితే... నిన్ను మర్డర్ చేయకుండా ఉంటాడా?' అని మెసేజ్ చేశాడు.

అది చూడగానే అనసూయ మునిగిపోతున్న టైటానిక్ షిప్‌లో జర్నీ చేస్తున్న ప్యాసింజర్‌లా భయంతో వణికిపోయింది.

ఇన్నాళ్ళూ తను కొండబాబుని ఇగ్నోర్ చేయడానికి లేనిపోని కారణాలు చెప్తూ ఫోన్ చేసింది అనసూయ.

కొండబాబు అవేమీ నమ్మకుండా- "నువ్వు విడాకులు తీసుకుని నా దగ్గరకు వచ్చేసినా నిన్ను మెయిన్‌టైన్ చేయడం నా వల్ల కాదు గానీ... ఏదో ఒకటి చేసి నాకు కోటి రూపాయలు ఇవ్వు చాలు! ఆ తర్వాత నీ ఫేసు కూడా చూడను!" అని స్పష్టం చేశాడు.

కొండబాబు డీల్‌కు డబుల్ ఓకే అంది అనసూయ.

కానీ ఆ తర్వాత కొండబాబు ఎన్నిసార్లు ఫోన్ చేసినా అనసూయ రెస్పాండ్ కావడం లేదు.

అలా వారం రోజులు గడిచాయి.

ఆవేశంతో రగిలిపోయిన కొండబాబు... నాటు పిస్టల్ తీసుకుని అనసూయను చంపాలని ఆమె ఇంటికి వెళ్ళాడు.

అక్కడ అనసూయ లేదు.

సూరజ్ వున్నాడు. కొండబాబుని చూసిన సూరజ్ కోపోద్రిక్తుడై చంపాలని కత్తితో దాడి చేయబోయాడు.

ఆత్మరక్షణ కోసం సూరజ్ మీద కొండబాబు కాల్పులు జరిపాడు. దాంతో సూరజ్ తీవ్రంగా గాయపడి నేలకొరిగాడు. అది చూసి బెంబేలెత్తి కొండబాబు అక్కడి నుండి పలాయనం చిత్తగించాడు.

కొండబాబు జరిపిన కాల్పుల సీనంతా... సూరజ్ ఇంట్లో వున్న సీ సీ కెమెరాల్లో రికార్డ్ అయింది.

దాంతో కొండబాబుని పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసి జైలుకి సాగనంపారు.

తీవ్రంగా గాయపడిన సూరజ్ హాస్పిటల్లో ట్రీట్‌మెంట్ తీసుకుంటూ రేపో మాపో అనేట్టు వున్నాడు. అనసూయ గురించి పోలీసులు అడగడంతో ఓ పచ్చి నిజాన్ని చెప్పాడు సూరజ్.

అనసూయకు కొండబాబుతో లవ్ ఎఫైర్ వున్నా, ఆ విషయం దాచి తనని పెళ్లి చేసుకుందనీ, అది భరించలేక ఆమెను అతి దారుణంగా చంపేసి, ఆమె శవాన్ని తన ఇంట్లోనే తులసి కోట పక్కన పాతిపెట్టినట్టు పోలీసులతో చెప్పి సూరజ్ ఈ లోకాన్ని శాశ్వతంగా వదిలి వెళ్ళిపోయాడు.

కొండబాబు జైల్లో వుండగా ఈ భయంకరమైన నిజం తెల్సింది.

అనసూయకు ఆ మధ్య తను అన్నిసార్లు ఫోన్ చేసినా ఆమె రెస్పాండ్ కాకపోవడాన్ని తను అపార్థం చేసుకున్నట్టు కొండబాబుకు ఇప్పుడు అర్థమైంది.

ఇప్పటివరకు జరిగిన తన లైఫ్‌ని నెమరువేసుకుని విరక్తిగా నవ్వుకున్నాడు... కొండబాబు.

సరదా సామెతలు

ఇప్ప పూలకు వాసన వెతకవలెనా?!

# రాధ నవ్వింది!



కుంతి,
8790920745

**ప్రభుత్వ సైన్స్, ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణం విద్యార్థులతో కోలాహలంగా ఉంది.**

**"ఏరా మావా! అంత సంతోషంగా ఉన్నావు?" బి.కామ్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న నర్సిరెడ్డి, బి.ఎస్.సీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న చారితో అడిగాడు.**

**"నిన్న కెమిస్ట్రీ లాబ్‌లో ప్రాక్టికల్స్ చేస్తుండగా నన్ను చూసి రాధ నవ్వింది!" అన్నాడు చారి తనలో తాను పులకరించి పోతూ...**

"ఏ రాధ రా!? స్టేషన్ మాస్టర్ కూతురు రాధనా?... కిష్టప్ప కాంపౌండ్‌లో ఉండే రాధనా?"

"కిష్టప్ప కాంపౌండ్‌లో ఉండే రాధ రా! బహుశా ఆ అమ్మాయి నన్ను ప్రేమిస్తున్నట్లున్నది. నన్ను చూసి చాలా అందంగా నవ్విందిరా! నాకు ఆ అమ్మాయి నవ్వు చాలా నచ్చింది రా!... నేను కూడా ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నాను రా!"

"ఏమిటి!! కిష్టప్ప కాంపౌండ్‌లో ఉండే రాధనేనా? తెల్లగా, సన్నగా ఉంటుంది. అందంగా నవ్వుతుంది. పైగా నవ్వితే బుగ్గ మీద సొట్ట పడుతుంది...ఆమె నేనా!!?"

"ఔను రా బాబు! ఆమెనే!"

"చచ్చాము పో! ఆమె నన్ను కూడా చూసి నవ్వుతుంది!!"

"యేమిటి రా నీవు అనేది?"

"ఔను! ఆమె మా కాంపౌండ్‌లోనే ఉంటుంది. వాళ్ళ ఇల్లు తరువాత మా ఇల్లు. ఆమె, నేను కాలేజ్‌కు దాదాపు ఒకేసారి ఇంటి నుండి బయటికి వస్తాము. నేను బయటికి వస్తానో లేదో అపుడే ఇంటి నుండి బయటికి వెళుతూ ఉండే రాధ ఒక్కసారిగా వెనక్కి చూసి అందంగా నవ్వుతుంది... బహుశా ఆమెకు నేనంటే ప్రేమ కావచ్చు. నేను కూడా ఫిక్స్ అయ్యాను రా... ఐ లవ్ హర్!" అన్నాడు నర్సిరెడ్డి ఉద్వేగంగా.

"నీవు నా ప్రాణ స్నేహితుడివై ఉండి ఇలా చేయడం ద్రోహం రా! లేకలేక ఒక అమ్మాయి నన్ను చూసి నవ్వింది రా! నాప్రేమకు అడ్డు రావద్దురా!"అన్నాడు చారి బాధగా.

"నీవు ఎన్నోసార్లు నాకోసం త్యాగం చేశావు... ప్రేమ విషయంలో కూడా నీ త్యాగాన్ని కోరుకుంటున్నాను!"

"అరే! నా ప్రాణాన్ని ఇవ్వమన్న ఇస్తాను... కానీ అందంగా నవ్వే ఆమె ప్రేమను మాత్రం నీ కోసం వదులుకోలేను!"

"అంతేనారా మన స్నేహం? అయితే ఈ రోజు నుండి నీవు నా మిత్రుడివి కాదు...శత్రువివి!!" అంటూ కోపంగా చెప్పాడు.


"నీవు నన్ను శత్రువుగా భావిస్తే, రాధ కోసం నేనూ నిన్ను శత్రువుగా భావిస్తాను!" అంటూ చొక్కా చేతులు మడిచాడు.

ఇంతలోవాళ్ళ కామన ఫ్రెండ్ బి.ఏ ఫస్ట్ ఇయర్ చదువుతున్న రవి అక్కడికి వచ్చాడు. అక్కడి పరిస్థితి గమనించాడు. వాళ్ళచెప్పిన మాటలను బట్టి, అక్కడ అంత వరకు యేమి జరిగిందో అర్థం చేసుకున్నాడు. వాళ్ళ ముగ్గురిలో రవి కాస్తా మెచ్యూర్డ్.

"అరేయ్!... ఒక అమ్మాయి కోసం కొట్టుకోకండి. స్నేహాన్ని పాడు చేసుకోకండి. రాధ నాకూ పరిచయమే. ఈ రోజు మధ్యాహ్నం మన కాలేజ్ లైబ్రరీ వెనుక ఉన్న గ్రౌండ్ వద్ద ఉన్న క్యాంటిన్‌కు రమ్మంటాను. మీరూ రండి. అక్కడికి ఆమె వచ్చిన తరువాత, మీకొక క్లారిటీ ఇస్తాను." అని మిత్రులకు సలహా ఇచ్చాడు.

చారి,నర్సిరెడ్డిలు 'సరే' అన్నారు.

మధ్యాహ్నం ముగ్గురుమిత్రులు కాలేజ్ లైబ్రరీ వెనుక ఉన్న గ్రౌండ్ కు చేరుకున్నారు. ఒక చెట్టు నీడలో కూర్చున్నారు. లైబ్రరీ వెనుక ఉన్న గ్రౌండ్ అంతా పిచ్చి మొక్కలతో, బురద గుంటలతో,రాళ్ళు రప్పలతో... చాలా అసహ్యంగా ఉంది. ఒక చోట బురదలో పందులు పొర్లు




సరదా సామెతలు

**సోది మాటలకు అర్థం లేదు... గుడ్డి కంటికి చూపులేదు!**

తున్నాయి. మరి కొద్ది దూరంలో రాళ్లకుప్పల పైన కుక్కలు పోట్లాడుతున్నాయి.

అంతలో అటువైపు రాధ రావడం గమనించారు మిత్రత్రయం. వాళ్ళు రాధను చూస్తున్నారు. రాధ వాళ్ళను చూడడం లేదు. కానీ వాళ్ళు పెద్ద దూరంలో లేరు.

"రాధ వస్తుంది రా!" ఆనందంగా అన్నాడు చారి.

"గట్టిగా అరవకురా!" అన్నాడు రెడ్డి.

లైబ్రరీ దాటుకొని గ్రౌండ్‌లో ఉన్న క్యాంటిన్ వైపు రాధ వస్తూ... ఒక్కసారిగా వెనక్కి తిరిగి చూసి నవ్వింది.

అక్కడ పందులు బురదలో పొర్లుతున్నాయి.


రాధ కొద్ది దూరం నడిచిన తరువాత... మళ్ళీ వెనక్కి తిరిగి చూసి నవ్వింది.

ఈ సారి అక్కడ కుక్కలు పోట్లాడుకుంటున్నాయి.

మళ్ళీ కొంతదూరం నడిచి, మళ్ళీ వెనక్కి తిరిగి చూసి... నవ్వింది.

అక్కడ చెత్తకుప్ప దగ్గర కొందరు పిల్లలు కాగితాలు ఏరుకుంటున్నారు.

అలా ఆమె నడుస్తూ, వెనక్కి తిరిగి నవ్వుతూ... క్యాంటీన్‌లోకి నడిచింది.



ఆ సన్నివేశాన్ని చూస్తూ ఉన్న నర్సిరెడ్డి, చారిలు నోళ్ళు వెళ్లబెట్టారు.

చారి నోరు పెగుల్చుకొని–

"యేమిత్రా? అలా నవ్వుతుంది?!" అన్నాడు అయోమయంగా.

"ఇంకా అర్థం కాలేదా?... ఆ అందమైన నవ్వు ఎలాంటిదో?" అన్నాడు రవి నవ్వుతూ.

"లేదురా!' అన్నాడు రెడ్డి ఒక రకమైన ట్రాన్స్‌లో ఉంటూ.

"పాపం! ఆ అమ్మాయికి అదొక పాడు మ్యానరిజం. అసంకల్పితంగా అలా వెనక్కి తిరిగి నవ్వడం చిన్నప్పటి నుండీ అలవాటు అయిందట. కొన్ని నెలలకింద ఆమె తల్లిదండ్రులు మా బాబాయి దగ్గరికి ట్రీట్‌మెంట్ కోసం తీసుకువచ్చారు. మా బాబాయి సైకియాట్రిస్ట్ కమ్ బిహేవియరల్ థెరపిస్ట్ కదా?"

"ఏదేమైనా రాధ మాత్రం అందంగా నవ్విందిరా!..." అన్నాడు చారి కళ్ళు మూసుకొని, ఆమె నవ్వు ముఖాన్ని తలుచుకుంటూ.

"అంటే...అలా వెనక్కి చూసి అందంగా నవ్వడం ఒక పాడు అలవాటు అన్న మాట... పాపం?! " అంటూ నోరు వెళ్లబెట్టాడు రెడ్డి.

✦✦✦

"అమ్మాయికి పెళ్లి ఎలా అవుతుందో అన్న దిగులుతో నేను మంచం పట్టినా... మీకు ఇంత కూడా దిగులు లేదే?..." అంటూ గద్దించింది సుందరి తన భర్త, రాధ తండ్రి అయిన భాస్కర్‌తో.

"మన అమ్మాయి అందమైనది. ఇంకా చదువుకుంటోంది... రేపు ఉద్యోగం చేస్తే రాజాలాంటి సంబంధం వస్తుంది. నీవు కంగారు పడకు!"

"నేను కంగారు ఎందుకు పడుతున్నానో మీకు తెలుసు. ఇప్పటికే మన బంధువర్గానికి మన అమ్మాయి సంగతి తెలిసిపోయింది. అది ఊరికే అలా వెనక్కి తిరిగి నవ్వుతూ, పెద్ద అప్రతిష్టయే మనకు తెచ్చి పెట్టింది. అది కూడా ఈ విషయంలో ఎంత బాధ పడుతుందో మనకు తెలియనిది కాదు. మరి దీని సంగతి తెలిసిన వాడు ఎలా పెళ్లి చేసుకుంటాడు?"

"ఓహ్! ఊరికే టెన్షన్ పడకు.అంతా మంచే జరగుతుంది!" అన్నాడు.

ఎక్కిన వానికి ఏనుగ లోకువ!

సరదా సామెతలు

అప్పుడే– "భాస్కరం గారు! ఉన్నారా?..." అంటూ రిటైర్డ్ తహసీల్దార్ చంద్రశేఖరం వచ్చాడు.

భాస్కర్, చంద్రశేఖరం మంచి మిత్రులు. వాకింగ్ ఫ్రెండ్స్.

ప్రేమగా మిత్రుడిని ఆహ్వానించాడు భాస్కర్.

కుశల ప్రశ్నలు...కాఫీ మర్యాదలు... అయ్యాయి.

"మీకు ఒక శుభవార్త చెప్పాలని వచ్చాను. అయితే మంచి విషయం ఫోన్‌లో కంటే వచ్చి చెబితే బాగుంటుందని వచ్చాను!"

"ఏమిటండీ ఆ శుభవార్త?..." ఉత్సాహం ఆపుకోలేక అడిగింది సుందరి.

"మా వియ్యంకుడి అబ్బాయి పేరు మనోహర్. బాగా చదువు కున్నాడు... బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాడు... చాలా కాలంగా ఆ అబ్బాయికి సంబంధాలు చూస్తున్నారు. నిజానికి ఆ అబ్బాయి అన్నీ విధాలా యోగ్యుడైనా, సంబంధాలు కుదరడం లేదు."

"ఎందుకు?!" అడిగాడు భాస్కర్.

"ఆ అబ్బాయి బంగారమే కానీ..."


"ఊఁ.... కానీ?...." అన్నది సుందరి.

"అబ్బాయికి ఒకపాడు అలవాటు ఉంది... ఎవరినైనా చూడగానే నవ్వుతూ కన్ను కొడు తుంటాడు... అయితే కావాలని అలా చేయడు. అది చిన్నప్పట్నుండి వచ్చిన ఒక పాడు మేనరిజం మాత్రమే. దానితో అతను చాలా ఇబ్బందులు ఎదుర్కున్నాడు. చెడ్డ పేరు తెచ్చుకున్నాడు. మానుకోవడానికి శతవిధాలా ప్రయత్నం చేశాడు. ఈ విషయం ఆ నోటా, ఈ నోటా అందరికి తెలిసి సంబంధాలు కుదరడం లేదు... ఇదిలా ఉండగా మీ అమ్మాయిని ఎక్కడో చూశాడట. మీ అమ్మాయి ఇతడిని చూసి నవ్విందట. అప్పట్నుండి పెళ్లి చేసుకుంటే, మీ అమ్మాయినే చేసుకుంటానని పట్టుబట్టాడు... దానితో ఆ అబ్బాయి తల్లి దండ్రులు నన్ను ఇక్కడికి పంపారు!"

అప్పుడే బయట్నుండి వచ్చిన రాధకు తల్లి దండ్రులు మనోహర్‌కున్న పాడు మ్యానరిజం గురించి తప్ప, అతని గుణగణాల గురించి, ఆమెను అతడు నచ్చడం గురించి, పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడ్డడం విషయం గురించి చెప్పి, ఆమె అభిప్రాయాన్ని అడిగారు.

"మీరు చెప్పిన వివరాలను బట్టి, నేను మనోహర్ అనే అబ్బాయిని చూసాను. అతను నన్ను చూసి కన్ను గీటగానే నన్ను అతడు ఇష్టపడు తున్నాడు అనుకున్నాను!" అన్నది.

"అమ్మా!...అతను బాగా చదువుకున్నవాడు, మంచి ఉద్యోగం చేస్తున్నాడు. నీవు నవ్వావని అతడు ఇష్టపడినా, అతడు నిన్ను ఇష్ట పడడం వల్ల కన్ను గీటాడని నీవు అనుకున్నా, మీరు మీ మీ తల్లి దండ్రులకు ఒక సమస్యకు పరిష్కారాన్ని ఇచ్చారు. నా మాట విని పెళ్లి చేసుకోండి." అన్నాడు చంద్రశేఖరం.




"నేను చెప్పాను కదే... మంచే జరుగుతుందని!... ఇదిగో మన అమ్మాయికి పెళ్లికొడుకు దొరికాడు... ఇక చింత మానేయ్!" అన్నాడు ఆనందంగా భాస్కరం.

ఆ మాటల విన్న చంద్రశేఖరం–

"ఇంక... పప్పన్నానికి సిద్ధం చేయండి!" అంటూ లేచాడు.

రాధ తన గదిలోకి వెళ్ళబోతూ ఆగి... వెనక్కి తిరిగి.... నిజంగానే మనస్ఫూర్తిగా అందంగా నవ్వింది రాధ.

సరదా సామెతలు

**అబ్బురాన బిడ్డ పుట్టాడు గడ్డపార తేరా చెవులు కుడతాను అన్నట్టు!**

# రిమోట్



అభిమన్యు,
9440204748

**సాయంత్రం ఆరు దాటింది. సీరియల్స్ వచ్చే సమయం ఆసన్నమవుతుంది. అనసూయమ్మ నిరాశగా దిక్కులు చూస్తోంది.**

**అంతా వెదికింది...**

**'దేని కోసం!' రిమోట్ కోసం!**

అనసూయమ్మకు బి.పి. ఉంది. కళ్ళకు చత్వారం అద్దాలు వచ్చాయి. నడుముకి, కాళ్ళకి నెప్పులు వచ్చాయి. మరి రావూ? వయస్సు డెబ్భై రెండు సంవత్సరాలు వచ్చాయి మరి!

అనసూయమ్మకి టి.వి. సీరియల్స్ అంటే తెగ పిచ్చి... ఇష్టం. సీరియల్స్ అన్నీ చూస్తుంది. రాత్రి పదకొండు వరకూ చూస్తుంది. ఆ సమయంలో టి.వి. ఎవ్వరికీ ఇవ్వదు. ఏ కారణంగానైనా సీరియల్ చూడడం అవకపోతే ఆమె మనసు మనసులో వుండదు. 'ఆ రోజు సీరియల్ ఏమైంది?' అని కోడలు కమలని అడుగుతుంది.

"నాకు తెలీదు అత్తయ్యా. నేను చూడలేదు..." అని అంటుంది.

దెబ్బకి బి.పి. పెరిగిపోతుంది. చాలా దూరాన వున్న కూతురికి ఫోన్ చేసి, అడిగి తెలుసుకుని మనసు కుదుటపరుచుకుంటుంది.

అనసూయమ్మను వయసులో వున్నప్పుడు 'అనూ' అని పిలిచేవారు. పెళ్ళయ్యాక 'అనసూయ' అనేవారు. ఇప్పుడు 'అనసూయమ్మ' అంటున్నారు. స్నేహితులు ఎవరైనా 'అనూ..." అని పిలిస్తే చాలూ టి.వి. యాంకర్‌లా మెలికలు తిరిగిపోతుంది.





సరదా సామెతలు

ఇంతమంది దొరలు చావకపోతే నేను మాత్రం చస్తానా నాకూ అక్కరలేదు అన్నట్టు.

సమయం గడుస్తుంది.

కార్తీకదీపం ఏమైందో? ఆయనకి ఇద్దరు ఎక్కడున్నారో...అత్తాకోడళ్ళు ఏం ముచ్చట లాడుకుంటున్నారో...!!

ఏమో...!! అనసూయమ్మ మనసు దిగా లుగా అయిపోతుంది.

"ఏమేవ్ కమలా! రిమోట్ చూసావా...?" అని అసహనంగా అడిగింది కోడల్ని.

"నాకేం తెలుసు...! అయినా మీరు ఎవ్వరికీ ఇవ్వరు కదా!" అని సమాధానం ఇచ్చింది వంటింట్లోంచి 'మంచి పని అయ్యింది' అని లోలోపల అనుకుంటూ కమల.

కాలం నడుస్తూంది కొండచిలువలా.

'గృహలక్ష్మి', 'విమానం ఎక్కింది', 'బావ మరదలు', సరస సల్లాపాలు, 'ఎదురింటి మొగుడు పక్కింటి పెళ్లాం', 'ఎక్కడ కలుసు కుంటున్నారో...! ఏమో?' అన సూయమ్మ తల పట్టుకుంది.

తన ముందునుండి 'హమ్' చేసుకుంటూ వెళ్తున్న మనవరాలు హేమను అడిగింది–

"రిమోట్ తీసావా?" అని.

"ఆఁ ! నన్ను అడుగుతున్నావేంటి ముసలి? ఎవ్వరినైనా టి.వి. ముట్టుకోనిస్తున్నావా...?" అని కసురుకుంది హేమ.

అయిపోయింది... సీరియల్స్ అన్నీ అయి పోతున్నాయి.

రాత్రి ఎనిమిది అయ్యింది.

భోజనానికి పిలిచింది కోడలు.

వెళ్ళలేదు. గుర్రుగా చూస్తూంది.


"కావాలని రిమోట్ దాచేసి నన్ను ఏడిపిస్తు న్నారు. దొంగ సచ్చినోళ్ళు." అని తిట్టుకుంది.

ఆఫీస్ నుండి వచ్చిన కొడుకుని అడిగింది.

"ఇది మరీ బాగుంది... అయినా ఒక్కరోజు సీరియల్స్ చూడకపోతే... కొంపలంటుకు పోతాయా ఏం?! లే!...లేచి భోజనం చేసి పడుకో!" అని అసహనంగా తల్లికి చెప్పాడు.

కాలం కరుగుతోంది వెలుగుతున్న కొవ్వొ త్తిలా.

'రంగులరాట్నం', ఎంతవరకూ వచ్చిందో! పక్కింటి పిన్నిగారు ఏం




కబుర్లు చెప్పారో...! పాపం. ఇవన్నీ మిస్ అయిపోతోంది అనసూయమ్మ.

"ఒరేయ్ నాన్నా! రిమోట్ ఎక్కడ దాచావో చెప్పరా. నేను ఏమీ అనను." అని మనవడ్ని అడిగింది అనసూయమ్మ.

"లేదు నానమ్మా. నేను తియ్యలేదు. నిజం. నీ మీద ఒట్టు." అని బదులిచ్చాడు.

"అలా కాదురా. నిన్ను క్రికెట్ చూడని వ్వడం లేదని కోపంతో తీసే వుంటావు... ఇచ్చే యరా!" అని బ్రతిమలాడింది అనసూయమ్మ.

"నువ్వు క్రికెట్ చూడనివ్వకపోవడమే మంచిది అయ్యింది నానమ్మా. నేను ఎంచక్కా మా ఫ్రెండ్ ఇంట్లో చూసుకుంటున్నాను..." అని తుర్రుమన్నాడు మనవడు.

గోడ గడియారం పది గంటలు కొట్టింది.

అందరి భోజనాలూ అయిపోయాయి.

ఆకలిగా లేదని అనసూయమ్మ అన్నం తిన లేదు. కాసిన్ని పాలు తాగింది.

ఇప్పుడు చాలామంది ఇళ్ళల్లో పెద్ద పెద్ద టి.విలు వుంటున్నాయని కొడుక్కి చెప్పి వున్న చిన్న టి.వి స్థానంలో పెద్ద టి.వి కొనిపిం చింది.

టి.వి. ఎదురుగా మడతకుర్చీ వేసుకుని కూర్చుంటుంది. అందులో మూడు నాలుగు దిండ్లు వేసుకుంటుంది.

ఒక్కోసారి ఆ కుర్చీలోనే నిద్రపోతుంది అనసూయమ్మ టి.వి. చూస్తూ.

కాలు కాలిన పిల్లిలా అనసూయమ్మ తిరుగు తోంది.

రిమోట్ ఏమైపోయింది??!

ఇప్పుడు కొత్తది కొనాలి అంటే...

నెలాఖరు. కొనమని అడిగితే 'గయ్' మం టాడు పుత్రరత్నం.

హతోస్మి!! ఈ ముసలిదానికి ఎన్ని కష్టాలు వచ్చాయి.

అలసటగా వుంది...

కాళ్ళు నెప్పులు పెడుతున్నాయి. నడుం లాగేస్తోంది. నీరసంగా, చిరాకుగా మడత కుర్చీలో కూర్చుని వెనక్కి వాలింది.

వీపుకి ఏదో తగిలినట్టయ్యింది.

తడిమి చూసింది.

రిమోట్!!

దిండు కవర్‌లో ఉంది.


'ఇక్కడ ఎవరు పెట్టారు?... నేనే పెట్టి వుంటాను పిల్లలు తీసేస్తున్నారని.మతి మరుపు దాన్ని. అందర్నీ ఆడిపోసుకున్నాను.' అని భారంగా నిట్టూర్చింది.

గోడ గడియారం వైపు చూసింది అనసూ యమ్మ.

అది పదకొండు గంటలు కొట్టింది.


సరదా సామెతలు

డబ్బులివ్వని వాడు ముందు పడవ ఎక్కినట్టు!



# ప్రెజర్' కుక్కర్

ఆర్.సి.కృష్ణ స్వామి రాజు,
9393662821



**సిటీలోని వి.ఐ.పీలు ఉండే కాలనీ అది.**

**సినీ దర్శకుడు... సీతారాం నిద్రలేచి, ఇంటిలోనే ఉన్న జిమ్ గదిలో ఎక్సర్ సైజులు చేస్తూ ఉన్నాడు. అప్పుడే రథం లాంటి కారులో సర్రున వచ్చి దిగింది సినీ నటి షీల.**

ఒకటికి రెండుసార్లు కాలింగ్ బెల్ మోగించడంతో సర్వెంట్ వచ్చి తలుపు తీశాడు.

హాల్‌లో ఆమెను కూర్చోబెట్టి దర్శకుడికి విషయం చెప్పాడు.

పొట్ట నిండా అల్సర్‌లు ఉన్న దర్శకుడికి పెరుగన్నం చేద్దామని వంటగదిలోకి వెళ్లి బియ్యాన్ని ప్రెజర్ కుక్కర్‌లో పెట్టి స్టవ్ వెలిగించాడు.

సినీ నటి వచ్చిన విషయం తెలిసిన దర్శకుడు జిమ్ చేసేది ఆపి, హాల్లోకొచ్చి ఆమెను పలకరించాడు.

వంగివంగి దణ్ణం పెట్టింది జిగేల్ జిగేల్ తార షీల.

ఆరు నెలలుగా ముఖానికి మేకప్ వేయలేదని, డూమ్ లైట్ల ముందర నిలుచోలేదని చెప్పి భోరున ఏడ్చింది. మీరు కొత్తగా తీయబోయే సినిమాలోఅయినా కచ్చితంగా ఓ బలమైన పాత్రను ఇవ్వాలని ప్రాధేయ పడింది. లేకుంటే జనం తనని మరిచి పోతారని బాధ పడింది.

కొత్త సినిమాకి హీరోయిన్ ఎంపిక జరిగిపోయిందని బదులిచ్చాడు దర్శకుడు.

తనకి తగ్గ ఏదో ఒక పాత్ర సృష్టించి, దానికి విశేషమైన ప్రాముఖ్యత ఉండేట్లు రచయితను కోరమని వేడుకొంది.

తగినంత ఆదాయం లేక వ్యక్తిగత సిబ్బందికి సరిగా జీతాలు ఇవ్వలేక పోతున్నానని కూడా చెప్పింది. వారిలో కొందరు వేరే నటుల దగ్గర ఉద్యోగాల కోసం వెళ్ళి పోయారని ఒకటికి రెండుసార్లు టిష్యూ పేపర్లతో ముక్కు చీదింది. పారితోషికం విషయంలో కూడా పట్టుపట్టనని, ఎంత ఇస్తే అంత తీసుకుంటానని, ఆ విషయాన్ని ఎక్కడా బయటపెట్టనని కూడా హామీ ఇచ్చింది.

కొద్దిసేపు ఆలోచనల్లో పడ్డ దర్శకుడు అవుననీ, కాదనీ అర్థం కాని విధంగా తల ఊపాడు.

వంట గదిలో నుంచి అంతా వింటున్న సర్వెంట్ బ్లాక్ కాఫీ తెచ్చి ఇచ్చాడు.

తృప్తిగా తాగి– "వెండి తెరపైన ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ప్రాణం.... షూటింగ్‌లు లేకపోయేసరికి 'ఫిష్ అవుట్ ఆఫ్ ది వాటర్'లా తయారయ్యింది పరిస్థితి. మీలాంటి పెద్దలు దయతలచక పోతే బతుకు బస్టాండు అవుతుంది!" అని దీనంగా చెప్పి లేచింది.

కొత్త సినిమా పాటలోని చరణాలు పాడుకుంటూ జిమ్ గదిలోకి వెళ్ళిపోయాడు దర్శకుడు.

సరదా సామెతలు

కలవారు ఒడ్లు ఎండబెట్టుకుంటే... ఎలుక తోక ఎండపెట్టుకుందట!

మేడమ్ చిన్నగా లేచి ఇంటి తలుపు తీసి కారు పార్కింగ్ దగ్గరికి వెళ్ళింది.

సాగనంపడానికి మేడమ్ వెనుకనే వెళ్ళాడు సర్వెంట్.

అప్పుడే మోటార్ సైకిల్‌లో దుర్రుమని వచ్చి దిగాడు సినీ జర్నలిస్ట్.

పెద్ద పేరున్న తార కళ్ళ ముందర కనబడే సరికి పెన్నూ పేపరూ తీసి ఇంటర్వ్యూ ప్రారంభించాడు.

షీల మేడమ్... గబగబా పెదాలకు లిప్ స్టిక్ రాసుకుని, సీతారాం సార్ తీయబోయే సినిమాలోని ఓ పాత్రకి నేనే సరిపోతానని చెప్పడంతో మాట్లాడుదామని... వచ్చినట్లు వయ్యారంగా చెప్పింది.

వంట ఇంటిలోని ప్రిస్టేజ్ కుక్కర్ నుంచి... 'ఉస్స్...' అనే మొదటి విజిల్ వినిపించింది సర్వెంట్‌కి.

చిన్నగా నవ్వుకున్నాడు.

ఎంత పారితోషికమైనా ఇస్తానని, నేనైతేనే ఆ పాత్రకి న్యాయం చేస్తానని దర్శకుడు పటుపట్టాడని గలగల గోదారి నవ్వుతో చెప్పింది.

మేడమ్ మాటలకి ముక్కు మీద వేలేసుకున్న సర్వెంట్‌కి కుక్కర్ నుంచి 'ఉస్స్ ...' అని రెండో విజిల్ వినిపించింది.

నిజంగా తను మూడు సినిమాల షూటింగ్‌లతో చాలా బిజీగా ఉన్నానని, అయినా... సార్ మాటను కాదనలేక కాల్‌షీట్స్ అడ్జెస్ట్ చేసి సినిమా చేయబోతున్నట్లు చెప్పి, కనికట్టు జాకెట్టు సర్దుకుంటూ కారు ఎక్కింది.

కుక్కర్ నుంచి 'ఉస్స్ ...' అని మూడోసారి ముచ్చటైన విజిల్ వినిపించింది సర్వెంట్‌కి.

'పైన పటారం, లోన లొటారం అంటే ఇదేనేమో...' అనుకుంటూ గబగబా వంట గదిలోకి పరుగులు తీశాడు కుక్కర్ ఆఫ్ చేయడానికి.

## హాస్య బ్రహ్మలు

ప్రభాకర్ అంతోటి



### పద్మనాభం



**పు**లివెందుల దగ్గర సింహాద్రిపురంలో 1931 ఆగస్టు 20న జన్మించారు పద్మనాభం. ఆయన అసలు పేరు బసవరాజు వెంకట పద్మనాభరావు. ఐదేళ్ళ వయసులోనే నాటకంలో నటించారాయన.

'పాదుకా పట్టాభిషేకం' అనే చిత్రంలో కోరస్ పాటలు పాడే అవకాశం వచ్చిందాయనకు. అక్కినేని నాగేశ్వరరావు నటించిన 'మాయాలోకం' చిత్రంలో కోరస్ పాడడమే కాక ఓ పాత్రలో ఆయన నటించారు కూడా. అదే తొలివేషం ఆయనకు. ఆ తరువాత చాలా చిత్రాల్లో నటించినా గుర్తింపు తెచ్చిన పాత్ర షావుకారులో నౌకరు పాత్ర పోలయ్య. ఆ తరువాత పాతాళ భైరవిలో ఎస్.వి.ఆర్ శిష్యుడిగా 'మోసం గురూ!' అన్న డైలాగ్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు పద్మనాభం. పరిశ్రమలో తన స్నేహితుడైన వల్లం నరసింహారావుతో కలిసి రేఖా అండ్ మురళీ ఆర్ట్స్ అనే సంస్థను స్థాపించి దేవత, పొట్టి ప్లీడర్, శ్రీశ్రీ మర్యాదరామన్న, కథానాయిక మొల్ల, శ్రీరామ కథ లాంటి అద్భుతమైన చిత్రాలను నిర్మించి అనేక అవార్డులు, రివార్డులు గెల్చుకున్నారు. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యాన్ని తొలిసారిగా 'శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న' అనే చిత్రంతో తెలుగు పరిశ్రమకు పరిచయం చేసారు. కథానాయిక మొల్ల చిత్రానికి బంగారునంది అవార్డు పొందారు. దాదాపు 500 చిత్రాలకు పైచిలుకు నటించారు పద్మనాభం.


## కొత్త పుస్తకం!



ప్రముఖ హాస్య రచయిత **-శ్రీ ఆర్.సి.కృష్ణస్వామిరాజు** గారి సరదా కతల సంకలనం **పుత్తూరు పిల'గోడు'**. ఇందులో 32 కథలు ఆంధ్రప్రభ దినపత్రికలో అచ్చయిన కథలే! ఈ కథల్లో పాత్రలు మన చుట్టూ తిరుగాడుతున్నట్లే కనిపిస్తాయి. ఇందులో కిష్టుడిది ఒక పాత్ర కాదు... అనేక పాత్రలు! సున్నితమైన హాస్యంతో వెలువడిన ఈ కథల పుస్తకం అందరూ ఇష్టంగా చదువుతారు.

**పుస్తకం వెల: రూ.160/-లు.** (కొరియర్ చార్జీలు అదనం)

**ప్రతులకు:** ఆర్.సి.కృష్ణస్వామిరాజు, 22-4-71, బ్యాంక్ ఎంప్లాయిస్ కాలనీ, మంగళం రోడ్, తిరుపతి-517 507

**ఫోన్: 9393662821**


సరదా సామెతలు

గుర్రం కరుస్తుందని గాడిద వెనకాల దాక్కున్నాడటా!




## ప్రపంచ ముదురు

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

తర్కారావ్ కాస్త గొంతు సవరించుకుని...

"ఒక భార్యా భర్తా కారులో వెళ్తున్నారు. భార్య కాస్త గట్టిగా- "చూడు హస్బెండూ! అసలే వేడిగా ఉన్నాను. ఇంకా బోడి నీతులు చెప్పావంటే...



నీ మాడు పగలగొడతాను. నేను నీకు ఎప్పటికీ విడాకులు ఇవ్వనని ఎన్నిసార్లు చెప్పాలి. నేను ఏం చేసినా నువ్ ఇలా కుక్కిన పెనులా పడుండవలసిందే!" చెప్పింది.

వెంటనే అతను చిన్నగా నవ్వి- "నాలో క్రిమినల్‌ని నిద్రలేపావ్!... ఇక నీ తప్పులు నా దగ్గర ఒప్పవు. ఇక నుండి నీకు, క్షణ క్షణ గండం కొన్నే నిమిషాల ఆయిష్షు. కనుక ఈ డివోర్సు పేపర్లు మీద మర్యాదగా సంతకం పెట్టు! తర్వాత దాన్ని ఫోటో తీసి వాట్సాప్‌లో పెట్టి బ్రతికిపో!" అని నాలుక్కరుచుకుని..."నీకు మర్యాద తెలియదు కనుక... అమర్యాదగానే ఆ సంతకం, ఫోటో పెట్టి బ్రతికిపో!" అంటూ వెనక సీట్లో కూర్చున్న భార్యకి అందించాడు.

అవి చూస్తూ, ఓ వైపు మూతికి పక్షవాతం వచ్చినట్టు నవ్వి -"ఏం మాట్లాడుతున్నావ్? నా వెనక మా అక్క ఉంది! ఆమె పెద్ద లాయర్. నా వెనుక మా బాబాయి కూడా ఉన్నాడు. అతను ఓ పోలీసు ఇన్‌స్పెక్టర్, ఇక మా నాన్నకి కొందరు రాజకీయ నాయకులు కూడా తెలుసు... నువ్ ఎవరితో చెప్పినా, చెప్పించినా నీ ఆస్తి నాపేరు మీద రాయకుండా నేను నీకు విడాకులు ఇవ్వను. అయినా నీకు వెనకా ముందు ఏం బలం ఉందని? నేను ఒక్క కాల్ చేసానంటే, నీకో కాలు కట్. నేనొక్క వాట్సాప్ మెసేజ్ చేసానంటే, నీ లైఫ్ పేకప్. కాబట్టి నా దగ్గర ఎక్స్‌ట్రాలు చేయకుండా, చెట్టు నుండి రాలిన మావిడి పండులా కామ్‌గా పడుండు! లేదంటే మాగాయ్ పచ్చడయిపోతావ్!" చెప్పింది నిర్లక్ష్యంగా ఆ డివోర్సు కాగితాలు పక్కన పడేసి.

అతను మరోసారి ఆమె వంక చూసి- "నాకు వెనక ఎవరూ లేరు. కానీ ప్రస్తుతం నా ధైర్యం ఆ ఒక్కటే! చెప్పింది చేయకపోతే నీ ఇష్టం!" అంటూ కారు స్పీడు పెంచుతూ... ఓ మాట చెప్పాడు!

అతను చెప్పిన మాట విన్నాక, ఆమె మారు మాట్లాడకుండా, భయంతో ఆ డివోర్స్ పేపర్ల మీద సంతకం చేసింది. తర్వాత దాన్ని ఫోటో తీసి వాట్సాప్‌లో అందరికీ పంపింది....

"ఇప్పుడు చెప్పు సుబ్బారావ్! అతను ఏం చెప్పి ఉంటాడు? అది విని ఆమె ఎందుకు భయపడి సంతకం పెట్టింది?" అడిగాడు తర్కారావ్.

"అతను ఇంకెవరిదైనా పెద్ద వ్యక్తి పేరు చెప్పి ఉంటాడు సార్!" అన్నాడు సుబ్బారావ్ బుర్ర గోక్కుంటూ.

"అతనికి వెనకా ముందూ ఎవరూ లేరని ఆమె అంది కదా! కనుక నువ్ చెప్పింది తప్పు! అతను చెప్పిన ఆ ఒక్కటీ ఏంటంటే... ఆ కారు ఏ చెట్టుకో, పుట్టకో గుద్దితే, అతని సీటు ముందు ఉన్న సేఫ్టీ ఎయిర్‌బ్యాగ్ మాత్రమే ఓపెన్ అయ్యేలా సెట్ చేసానని అబద్ధం చెప్పాడు... దాంతో ఆమెకి గుండెలో గులాబ్‌జామ్ పడ్డట్టయింది. యాక్సిడెంట్ అయినా, అతనికి ఏ గొడవా ఉండదు. కనుక, డబ్బు కోసం ఎందుకొచ్చిన రిస్క్ అని ఆమె సంతకం పెట్టి, ఆమె ఇష్టపూర్వకంగానే విడాకులు తీసకోబోతున్నట్టు సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. దాంతో అతని పథకం పారింది. నువ్వు చెప్పలేక పోయావు కనుక ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా!..." అనుకుంటూ వెళ్ళిపోయాడు సుబ్బారావ్.

సరదా సామెతలు

**కంచిలో చేయబోయే దొంగతనానికి కాళహస్తి నుంచే వంగి నడిచినట్లు!**



# అ.భా.భా.భ

పెనుమాక నాగేశ్వరరావు,
9441254044

**"వీరేశ్వరరావు అమెరికా వెళ్ళాడు తెలుసా?" అడిగాడు గోపి.**

**"వీరేశ్వరరావు అమెరికా వెళ్లాడా? ఎందుకు? ఎప్పుడు? ఎలా? ఎవరితో? తిరిగి వస్తాడా? అక్కడే వుండిపోతాడా?" ప్రశ్నల వర్షం కురిపించాను.**

**"ఒక్కడే వెళ్ళాడు. ఎందుకో చెప్పలేదు. ఎప్పుడు వస్తాడో తెలీదు!" చెప్పాడు గోపి.**

**అతను అమెరికా వెళ్ళటం నాకు అమిత ఆశ్చర్యాన్ని కలిగించింది. అవును మరి ఆంగ్ల భాష అంతంతమాత్రంగానే వచ్చు.**

పుట్టినదగ్గర్నుంచి మా ఊరు దాటి వెళ్ళి ఎరుగడు. దేశం కానీ దేశంలో, మన భాష తెలియని మనుషుల మధ్యన, ఎలా వుంటాడు?... ఏం చేస్తాడు? అసలెందుకు వెళ్ళినట్లు?...అవే అవే ప్రశ్నలు పదే పదే నా మనసులో సుడులు తిరుగుతున్నై. నేనిలా సతమతమవుతుండగా... ఓరోజు ఉదయాన్నే విశ్వేశ్వరరావు నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. ఆత్రంగా ఫోన్ అందుకున్నాను.

"హలో శంకరం ఎలా ఉన్నావ్?" అడిగాడు.

"నేను బానే వున్నాను కానీ...నీ సంగతేంటి? మాట మాత్రం చెప్పకుండా, హటాత్తుగా అమెరికా వెళ్లిపోయావు ఏమిటి సంగతి? ఎక్కడ వుంటున్నావో... ఏం తింటున్నావో... ఎలా వున్నావో అని రోజూ నీ గురించి మాధానపడుతూనే వున్నాను రా!"

"నాకు తెలుసు. అందుకే నీకు ఫోన్ చేశాను. నేను బాగున్నాను. నువ్వు దిగులు పడకు... నేను అమెరికాలో వుంటున్న తెలుగువారికి వివాహ పరిచయ వేదికలు పెట్టి డబ్బులు సంపాదించాలని ఇక్కడికి వచ్చాను."


"అవునా! అదెలా!"

పగలబడి నవ్వాడు విశ్వేశ్వరరావు.

"మనసుంటే మార్గం వుంటుంది అంటారు చూసావు. మన దేశంలో, ముఖ్యంగా మన తెలుగు ప్రాంతాల్లో మన తెలుగు అమ్మాయిలు పెద్ద పెద్ద ప్యాకేజీలు సంపాదిస్తూ అంతకన్నా పెద్ద ప్యాకేజీలు వున్న అబ్బాయిలే కావాలని పెళ్లీడు వచ్చినా పెళ్లి చేసుకోకుండా కాలయాపన చేస్తున్నారు కదా!... అందుకు తోడు ఆ పిల్లల తల్లితండ్రులు కూడా పిల్లల పెళ్లిళ్లు చేయటం కంటే ప్యాకేజీలకే ఓటేస్తున్నారు... వాళ్ళ సంపాదనతో పెద్దలు కూడా ఎంజాయ్ చేస్తున్నారని కూడా చెప్పుకుంటున్నారు... అందుకే అమెరికా అమ్మాయిలనుకో... ఇంటిపని వంటపని, అంట్లపని చేసి, వెంట పెట్టుకుని తిప్పే మగాళ్లయితే చాలు, అతగాడు సంపాదించనవసరం లేదు. కొంచం ఇంగ్లీష్ వస్తే మిగిలిన వన్నీ ఆమే అల్లుకుపోతుంది. ఆ వెసులుబాటు ఉండటంతో మనవైపు అబ్బాయిలకు అమెరికా అమ్మాయిల సంబంధాలు ఖరారు చేసి డబ్బులు సంపాదించాలని ప్లాను!" చెప్పాడు విశ్వేశ్వరరావు.

"ఫారెన్ సంబంధాలే కావాలనుకునే మన తెలుగు అమ్మాయిలకు ఇక్కడి తెలుగు అబ్బాయిల్ని అంటగట్టే పనిలో బిజీగా అయిపోయాను. ఇక్కడ వద్దంటే డబ్బురా! పట్టుమని పది నెలలు కూడా లేను. సంబంధాలు కుదిర్చి ఇప్పటికీ నాలుగు కోట్లు సంపాదించా!" అన్న వాడి మాటలు విని నేను నోరు తెరిచా.

"నా సంపాదన గురించి నీకు కాబట్టి చెప్పాను గానీ... నువ్వు ఇంకెవ్వరితో అనకు. ముఖ్యంగా మా బంధువుల దగ్గర అస్సలు అనకు. ఏడిచి ఛస్తారు!"




సరదా సామెతలు
జీలకర్రలో కర్రా లేదు... నేతి బీరలో నెయ్యీ లేదు!

"అనన్లే గానీ నువ్వు ఎప్పుడు తిరిగి వస్తావ్ మరి?" అడిగాను అమాయకంగా

"ఇక్కడ బేరాలు సాగినన్నాళ్లూ ఇక్కడే వుంటాను. కొంచం స్థిమిత పడ్డాక, స్థిరపడ్డాక వచ్చే విషయం ఆలోచిస్తా. సరే వుంటా!" అంటూ ఫోన్ ఆఫ్ చేసేశాడు.

✦ ✦ ✦

"విశ్వేశ్వరరావు ఇండియా వచ్చేశాడు...కలిశావా?" అడిగాడు గోపి

"ఎప్పుడు వచ్చాడు?"

"ఇప్పుడేంటి... వచ్చి ఆరు నెలలయింది!"

"ఆరు నెలలా!?...మరి నన్ను కలవలేదేంటి?!"

"వాడు నిన్ను కలవటం ఏంటి? వాడ్నే మనం కలవాలి. వాడిప్పుడు కోటీశ్వరుడు!"

"ఏం చేస్తున్నాడు?"

"వెళ్ళి చూడు! నేను చెప్పటం ఎందుకు?.." అని మరో మాటకి అవకాశం ఈయకుండా వెళ్లిపోయాడు గోపి.

నిజం చెప్పొద్దూ... వీరేశ్వరరావు మీద కోపం వచ్చినా దిగమింగుకుని, నవ్వు పులుముకుని వెళ్ళాను వాళ్ళ ఇంటికి. నేను దారి తప్పాను అనిపించింది. ఎవరోకర్ని అడిగి ఆ ఇంటికి దారి కనుక్కోవటం మంచి దనిపించింది.

"ఇక్కడ విశ్వేశ్వరరావని ఒకాయన వుండాలి. ఇల్లెక్కడో గుర్తుపట్టలేక పోతున్నాను. మీకు తెలిస్తే చెబుతారా?" అడిగాను అటుగా వస్తున్న ఓ యువకుడ్ని.

'అ.భా.భా.భ అని గూగుల్ లో మ్యాప్ కొట్టండి అంకుల్. అయినా అదిగో ఆ పెద్ద బిల్డింగ్ కనిపిస్తుందే అదే!" అని చెప్పాడతను.

ఇంటి రూపురేఖలన్నీ మారిపోయినై... ఇంటి గోడకి పెద్ద బోర్డు 'అ. భా. భా. భ' అని కనిపించింది.

అ.భా.భా.భ– అంటే అమెరికా భార్య, భారతీయ భర్త అని విశ్వేశ్వరరావు చెబితే తెలుసుకున్నాను.




సరదా సామెతలు

అందరకీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!



# జంబూకేశ్వర కవనం

డా॥ ఎమ్.వి.జె. భువనేశ్వరరావు,
8500669505

**"నేను వెళ్లనంటే వెళ్లను....కావలిస్తే నువ్వు వెళ్లు....నేనేమీ అభ్యంతరం పెట్టను."**

**మొండికేసికూర్చున్న సుబ్బారావు వైపు ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయింది సత్యవతి.**

**ముప్ఫయ్యేళ్ల వైవాహిక జీవితంలో భర్త తన మాటకు ఎదురు తిరిగి మాట్లాడడం ఇదే మొదటిసారి.**

**మరొక్కసారి ప్రయత్నించింది.**

"నువ్వు చావమంటే చస్తా....ఇంకెక్కడికి వెళ్లమన్నా వెళ్తా గాని... చస్తే ఆ ఎమ్మార్వో ఆఫీస్‌కి వెళ్లనంటే వెళ్లను!..." కరాఖండీగా చెప్పేసాడు సుబ్బారావు.

"వాళ్లమ్మాయి నా క్లాస్‌మేట్! నా క్లోజ్‌ఫ్రెండ్....అవసరమైతే స్కూలులో మాట్లాడుతాను. పోట్లాడుతాను గాని....వాళ్ల డాడీ ఇంట్లో ఉంటే మాత్రం చస్తే వెళ్లను..." మొండికేసిన కొడుకు వైపు కోపంగా చూసింది సిద్ధూ మమ్మీ సమంతా.

"అవును మమ్మీ! ఆ అంకుల్ ఉన్నాడే జంబుకేశ్వరరావు... ఏవేవో చదివి నన్ను వినమంటాడు మమ్మీ...అందుకే కావలిస్తే నువ్వెళ్ళు!... నేను మాత్రం చస్తే పోను..." సిద్ధూ చెప్పింది విని... సైలెంటయి పోయింది సమంతా.

మండల రెవెన్యూ ఆఫీస్‌లో జంబుకేశ్వరరావు సీనియర్ అసిస్టెంట్. మండల తహశీల్దారు ఏ ధృవపత్రం మీద సంతకం చేయాలన్నా జంబుకేశ్వరరావు ద్వారా వెళ్లాల్సిందే... ఆ కారణంగానే చిక్కొచ్చి పడింది అందరికీ. రెవెన్యూ ఆఫీస్‌తో పని లేకుండా ఎవరూ ఉండరు... ప్రతీ ఒక్కరూ ఏదోక సమయంలో రెవెన్యూ ఆఫీస్‌కి వెళ్లాల్సిందే. జంబుకేశ్వరరావుని కలవాల్సిందే! చచ్చినట్టు అతని కవిత విని తీరాల్సిందే!! ఇదీ అసలు ఫిట్టింగ్!

"ఎంతో కొంత లంచంగా ఇచ్చి గతంలో పని పూర్తి చేయించుకునే వాళ్లం. ఇప్పుడెలా?...వీడు లంచంకి లొంగడు. పని చేయడు. కవితలు విన్పిస్తానంటాడు... వినకపోతే పనిచేయడు... వింటే పనికొస్తామని గ్యారంటీ లేదు."

"లంచమంటే ఎంత కావాలంటే అంత ఇచ్చేసేవాళ్లం. డబ్బు లేకపోతే అప్పు చేసిచ్చేస్తాం. కాని ఈ కవితలు ఎవడు వింటాఁర్రా బాబూ!!... "


"లంచం తీసుకుంటే లంచం తీసుకుంటున్నాడని ఏ అవినీతి నిరోధక శాఖ వారికో ఫిర్యాదు చేయవచ్చు. ఈ కవితల గొడవ గురించి ఎవరికి చెప్పాఁలా నాయనా?..."

"పని అయితే అయ్యింది లేకపోతే లేదు. వీడి కవిత వినేది మాత్రం జరగదు. ఈ హింసను భరించలేమురా బాబోయ్!"

జంబుకేశ్వరరావుతో పని చేయించుకున్న వారి అనుభవాలివి.

ప్రారంభంలో చదువూ, ఉద్యోగం తప్ప వేరే ధ్యాస ఉండేది కాదు జంబుకేశ్వరరావుకి. అనుకోకుండా ఒకసారి ఉగాది కవి సమ్మేళనానికి హాజరయ్యాడు.

అంతే! ఆరోజు నుండి జంబుకేశ్వరరావులో తీవ్రమైన మార్పొచ్చింది.



వేదిక మీద తెలుగు సంప్రదాయ వస్త్రాలైన పంచె, లాల్చీ, కండువా ధరించి, అపర కవి పుంగవులులా అవతారమెత్తి, ఊగుతూ, ఉరుకుతూ, అరుస్తూ, ఆలపిస్తూ... కవితాగానం చేసిన ఆ కవిమూర్తులను చూసిన తర్వాత జంబుకేశ్వరరావులో అలజడి మొదలైంది.

అది పూనకంలా రూపుదిద్దుకుంది.


ఆ అనుభవం ఇంకా ఇంకా కావాలని మనసు తహతహలాడుతోంది. దాంతో ఎలాగైనా మరుసటి ఉగాది నాటికి ఆ వేదిక మీద 'కవి'గా సన్మానం అందుకోవాలని డిసైడయి పోయాడు.

ఇక ఆలస్యం చేయకుండా, వారందరితో ఫొటోలు దిగి, ఆటోగ్రాఫ్‌లు తీసుకుని ఆ రోజు

సరదా సామెతలు

గుర్రము గుడ్డిదైనా దానాకు తక్కువ లేదు!

"కవిగా మనకి కులమతాలు, ధనిక పేద తారతమ్యాలూ, పెద్దా చిన్నా తేడాలు ఉండకూడదు. అందరూ మనకి సమానమే.....కవిత ఎలా ఉన్నా ప్రతీ ఒక్కరిపై కవితా బాణాన్ని సంధించు... వాడు వలవలా ఏడ్చినా, వినలేక విలవిలలాడినా... కవిత ప్రభావాన్ని కచ్చితంగా పరిశోధించి పరిశీలించు. అదే మరో కొత్త కవితకి తొలిమెట్టు!"




నుండి ప్రతీరోజూ వారితో మాట్లాడడం... వారి సూచనలు తీసుకుని నడుచుకోవడం జంబుకేశ్వరరావు నిత్యకృత్యమైపోయింది.

"కవిత పత్రికలలో రావడం ముఖ్యంకాదు...ఎంతమంది దగ్గరికి 'రీచ్' అయిందన్నది ఇంపార్టెంట్!"

"ప్రపంచమొక పద్మవ్యూహం. కవిత్వమొక తీరని దాహం... ఏ ఒక్కరినీ విడవకుండా వినిపిస్తేనే మనకి సుఖం!"

"కవితను విన్పించు...వీలయితే చదివించు...పుస్తకం అచ్చేయించు... కొనేవాళ్లుంటే అమ్మించు...లేకుంటే వెల అమూల్యమని చెప్పి, ఉచితంగా పంచు!!"

"కవిగా మనకి కులమతాలు, ధనిక పేద తారతమ్యాలూ, పెద్దా చిన్నా తేడాలు ఉండకూడదు. అందరూ మనకి సమానమే.....కవిత ఎలా ఉన్నా ప్రతీ ఒక్కరిపై కవితా బాణాన్ని సంధించు. వాడు వలవలా ఏడ్చినా, వినలేక విలవిలలాడినా... కవిత ప్రభావాన్ని కచ్చితంగా పరిశోధించి పరిశీలించు. అదే మరో కొత్త కవితకి తొలిమెట్టు!"

"కవిగా పుట్టకపోయినా 'కవి'గా చావు! ...చావటానికి ముందు

కంచం అమ్మి మెట్టెలు కొన్నట్లు!

సరదా సామెతలు

వందలాది మంది కవి పుత్రులను తయారు చేయటం మరువకు."

"రవి గాంచని చోట కవి గాంచున్... కవి గాంచిన ప్రతీ చోటునీ నీ 'కవిత' తో అలరించు... ఆకర్షించు...మురిపించు!"

"ఒక్కపూట భోజనమైనా మానేయ్... మూడు కవితలు వ్రాయడం మాత్రం మానకోయ్!!"


జంబుకేశ్వరరావుకి ఆ కవిరాజులు ఉపదేశించిన సూత్రాల ననుసరించి, నడుచుకోవడం అలవాటయి పోవడంతో ఇంటా బయటా తన కవితలతో దొరికిన వారిని దొరికినట్లుగా విడవకుండా విన్పించేయడంతో ప్రతీ ఒక్కరూ జంబుకేశ్వరరావు అంటేనే గజగజలాడి పోతున్నారు.

ప్రత్యక్షంగానో పరోక్షంగానో జంబుకేశ్వరరావు కవితల్ని వినాల్సి వస్తోందని, తోటి ఉద్యోగులంతా తహశీల్దారుని ఒప్పించి, రోడ్ల కోసం కేటాయించిన నిధుల్ని మళ్లించి మరీ ప్రత్యేకంగా మేడపైన ఓ గది నిర్మించి, మరీ 'పైకి' పంపించేసారు.

## ఈ నెల 'దినం'

**ఇంటర్నేషనల్ డాగ్ డే-ఆగస్టు 26**







తహశీల్దారు సైతం జంబుకేశ్వరరావు బాధ పడలేక వేరేచోటుకి, బదిలీ చేయిద్దామని ప్రయత్నించి, ఘోరంగా విఫలమై తాను బదిలీకి దరఖాస్తు చేసుకున్నాడు.

జంబుకేశ్వరరావు కవితల దాడిని భరించలేక వివిధ పనులపై వచ్చే సామాన్య ప్రజలంతా రావటం మానుకుని, డైరెక్టుగా కలెక్టరు దగ్గరకే వెళ్లిపోతున్నారు.

ప్రజలు ఎమ్మార్వో ఆఫీస్‌కి రావటం తగ్గిపోవడంతో... పని లేక జంబుకేశ్వరరావు కవితల మీద కవితలు వ్రాసి పారేస్తున్నాడు.

వినేవాళ్లు తక్కువై పోవడంతోనూ, రాసిన కవితలు ఎక్కువైపోవడం తోనూ, ఒకరికే నలభై ఏభై కవితలు విన్పించేస్తున్నాడు. దాంతో ఎమ్మార్వో ఆఫీస్‌కి వచ్చినవారు వచ్చిన పని మరిచిపోయి, బయటకు పోవల్సినవారు 'వడదెబ్బ' లాంటి 'కవి దెబ్బ'కు గురై సరాసరి పైకే పోతున్నారు.

'జంబుకేశ్వరరావు కవిత్వం నిన్నటిదాకా, ఎవరిదో ఒక్కరి సమస్య... నేడది ప్రజా సమస్య అయి కూర్చుంది. దాంతో అంతా కలిసి తరుణోపాయం ఆలోచించే సమయంలో, ఒక వ్యక్తి వారి ముందుకు వచ్చాడు.




అతని పేరు వీర వెంకట సత్యనారాయణ ఉరఫ్ సత్తిపండు.

"నేను గతంలో జంబుకేశ్వరరావు బారిన పడ్డ వాణ్ణే... ఆ బాధ పడలేక చెవుల్లో సీసం పోసేసుకున్నాను. దాంతో నాకు చెముడు వచ్చేసింది. అఫ్‌కోర్స్ ప్రస్తుతం హియరింగ్ మెషీన్ వాడుతున్నాననుకోండి. వాడు కవిత్వం మొదలుపెట్టగానే మెషీన్ ప్రక్కకి లాగేస్తాను. మీరు ఏ అవసరమున్నా ఎమ్మార్వో ఆఫీస్‌లో పనైతే నాకు చెప్పండి...మీ బదులు నేను చేయిస్తాను."

ఈ ప్రపోజల్ నచ్చడంతో... 'సత్తిపండు'కి అందరూ పనులు అప్పగించసాగారు.

సత్తిపండు ప్రతీ రోజూ ఏదో ఒక 'పని' పట్టుకుని రావటం... జంబుకేశ్వరరావు అతనికి కవి

**సరదా సామెతలు**

చదువ నేర్తువా? రాయనేర్తువా? అంటే... చదువ, రాయా నేర్వను... గాని చించ నేర్తును- అన్నాడట!!

తలు విన్పించటం, తన్మయత్వంతో వింటోన్న సత్తి పండును చూసి, మంత్రముగ్ధుడైన జంబుకేశ్వరరావు ఎలాంటి పనినైనా నిముషాల్లో పూర్తి చేసి, పంపే యటం రోజూ జరిగే 'డైలీ తతంగం' అయిపోయింది.

ఒకసారి అలవాటులో పొరపాటుగా జంబుకేశ్వర రావుకు తాను కవిత చదవకపోయినా కూడా... పర వశంతో ఊగిపోతున్న సత్తిపండును చూసి, సందేహం కలిగింది.

'అసలు కవిత వింటున్నాడా... తనలో తాను ఏదైనా పాడుకుంటున్నాడా ఈ సత్తిపండుగాడు...' అని మనసులో అనుకుని, అనుమానంతో ఏవో అడిగాడు.

సత్తిపండుకేమీ విన్పించలేదు. వెంటనే తేరుకుని హడావిడిగా జేబులోని వినికిడి యంత్రాన్ని బయటకు తీసి, చెవులకు తగిలించుకున్నాడు.

జంబుకేశ్వరరావుకి విషయం కాస్తా అర్థమై పోయింది.


తానింతకాలం ఎలా మోసపోయాడో బోధపడింది.

ఆవేశం ముంచుకొచ్చింది. సత్తిపండుని తన కవి త్వంతో చిత్రవధ చేయాలనిపించింది.


ఒక నిమిషం కూడా వృధా చేయకూడదని నిర్ణయించుకున్నాడు.


సత్తిపండు వినికిడి యంత్రం పని చేస్తోందో లేదో చెక్ చేసుకున్నాడు ముందు జాగ్రత్తగా.

ప్రక్కనే వున్న బీరువాలో నుండి తన కవితల నోట్సు పుస్తకాల కట్టలన్నీ బయటకు లాగాడు.




డబుల్ ధమాకా




టేబుల్‌పై వరుసగా పేర్చాడు.

వాటిని చూడగానే సత్తిపండుకి పై ప్రాణం పైనే పోయేలాగుందని భయమేసింది.

గుండె లబలబ లాడింది.


జంబుకేశ్వరరావు గది తలుపులు మూసేసాడు.

"కవిత్వం నీకొక బురద
నాకదే సరదా సరదా...
కవికి ద్రోహం చేయకు
దివికి దూరంగా పోకు...
ఒకటో తరగతి దాకానైనా చదువుకో
ఓ కవిత మాత్రం రాసుకో...
మందు విందు పొందు ఏముంది వాటిలో
కవితలో నాలుగక్షరాలున్నా పండగే
ఈ జగతిలో...

సరదా సామెతలు

కళ్ళు ఉంటేనే కాటుక!




కవిత్వమనేది ఓ ప్రజాసేవ...
నిర్బంధ కవితా గానమొక
మధురమైన కోవా..."

సత్తిపండుపై కవితాస్త్రాన్ని సంధించ సాగాడు. చెవులు చిల్లులు పడిపోతున్నట్లు... కడుపులో ఎలకలు పరుగెడుతున్నట్లు... బ్రతికుండగానే బాడీని పందికొక్కులు చీకి పారేస్తున్నట్లు, నెత్తిమీద ఎవరో సుత్తితో టపటపా కొడుతున్నట్లు బట్టతలపై మిగిలిన నాలుగు వెంట్రుకల్నీ వేరెవరో... బలవంతంగా పీకి పారేస్తున్నట్లు... మత్తివ్వకుండానే కడుపును కోసి అపెండిసైటిస్ ఆపరేషన్ చేసేస్తున్నట్లు సత్తిపండు గింజుకోసాగాడు.

కుర్చీలోనుండి లేవకుండా తాళ్లతో కట్టేయడంతోనూ... నోరెత్తకుండా ఫెవికాల్‌తో పెదవుల్ని మూసేయడంతోనూ కళ్లల్లోనుండి కన్నీళ్లు తప్ప ఇంకేమీ బయటకు రాలేని పరిస్థితుల్లో... జంబుకేశ్వరరావు చదువుతున్న కవిత మాత్రమే బయటకు విన్పిస్తోంది.


సత్తిపండు జంబుకేశ్వరరావు వద్దకెళ్లి ఎనిమిది గంటలు గడిచి పోవడంతో కార్యాలయ పనివేళలు ముగిసే సమయం... సాయంత్రం ఆరు గంటలు దాటిపోవడంతోనూ, పనులు అప్పగించిన జనాలు అనుమానంతో తహశీల్దారు దగ్గరకెళ్లి విన్నవించారు.

తలుపు తట్టిన శబ్దం కావటంతోనూ, ఫ్యాన్ పాపారావు కేకలు అరుపుల్లా విన్పించటంతోనూ, తలుపులు తెరిచిన జంబుకేశ్వరరావు ఆశ్చర్యంగా చూసాడు వారి వైపు.

ఈలోగా ఎలా కట్లు తెంచుకున్నాడో గాని, వాయువేగంతో ఒక్క ఉదుటున మేడపైనుండి క్రిందికి సత్తిపండు గెంతేసాడు.

తహశీల్దారుని కలిసినపుడు నాలుగు కవితలు విన్పిద్దామని రెట్టించిన ఉత్సాహంతో కిందికి దిగిన జంబుకేశ్వరరావుకి, ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ తాపీగా చేతిలో పెడుతూ... మాయాబజార్‌లో ఎస్వీ రంగారావులా ఒక్క పెట్టున బిగ్గరగా ఆగకుండా, ఆపకుండా చిత్ర విచిత్రంగా నవ్వసాగాడు తహశీల్దార్.

సత్తిపండుకి పని అప్పగించి, పని పూర్తి చేసుకుని సత్తిపండు ఎప్పుడు తిరిగి వస్తాడాయని, ఆఫీస్ బయటే చకోరపక్షిలా ఎదురు చూస్తున్న సుబ్బారావుకి, విసిరేసిన ఆర్టీసీ పార్శిల్‌లా సత్తిపండు... పైనుండి ఊడి పడే సరికి, ఏం జరిగిందో అర్థంకాక... అట్నుండి అటే పరుగు లంకించుకున్నాడు.




సరదా సామెతలు
చెరుకా! బెల్లము పెట్టవే... అంటే పెడుతుందా?


# నెల నెలా నవ్వుల వెన్నెల





ప్రపంచ **తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు ప్రతి **నెలా ఒక అంశం** మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- సొతంత్రం!











**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె. ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలనుకుంటుంటాడు. ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్ట పడుతుంది ఇందు. అయితే ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే ఇందునిచ్చి పెళ్ళి చేయాలనుకునేందుకు కారణం వంద సంవత్సరాల గతంలోకి వెళ్ళాల్సిందే... అలా వెళ్ళాక... సుబ్బారావు. అప్పన్నలు పోలీస్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వెళతారు. గోల్కొండ కోట దగ్గర్నుంచి ఒక పొట్టి వ్యక్తి వీళ్ళను వెంబడిస్తుంటాడు. సుబ్బారావు, అప్పన్నలు ఒక పార్టీకి వెళతారు. అక్కడోహత్య జరిగి, ఒక నక్లెస్ దొంగిలించబుతుంది... పోలీసులు ఎన్‌క్వైరీ చేస్తుంటారు.

**పోలీస్ ట్రైనింగ్‌లో భాగంగా, వికారాబాద్ అడవిలో చెట్లు ఎక్కి దిగి అలసిపోయిన పోలీసులు, స్నానాలు చేయడానికి అక్కడ ఉన్న ఒక కొలను దగ్గరకు వచ్చారు. వందలాది తామరపువ్వులు, కొలను నిండా ఉన్నాయి...కొలనును ఆనుకొని ఉన్న పెద్ద పెద్ద వృక్షాల మీది నుంచి సాయంకాలపు నీడ, కొలనులో పడుతోంది.**

**అయితే ఆ కొలనుకు ఒక వైపు ఇద్దరు గిరిజనులు చేపలు పట్టుకుంటూ వీళ్ళ వంక చూస్తున్నారు.**

**"ఈ కొలనులో మొసళ్ళేం లేవు కదా?" ఆ గిరిజనులను అడిగాడు ఓ పోలీసు.**

**గిరిజనులు సమాధానం చెప్పకుండా-"ఏమిరా శక్రూ! నీకేమైనా తెలుసా?" అని ఒకరు, ఇంకొకరిని అడిగారు.**

"ఉండేది...కానీ ఇప్పుడు కాదు. నా చిన్నప్పుడు. కానీ ఇప్పుడు లేదు. సచ్చిపోయింది. కాబట్టి, మొసళ్ళు ఇప్పుడు లేనట్లే ఉన్నాయిరా శింగూ!"అన్నాడు రెండో వ్యక్తి.

పోలీసులు మొహామొహాలు చూసుకున్నారు.

"పాములేమైనా ఉన్నాయా?..." అడిగాడు ఇంకో పోలీస్.

మళ్ళీ గిరిజనులు, పోలీసులకు సమాధానం చెప్పకుండా తమలో తామే ప్రశ్న, సమాధానం చెప్పుకున్నారు.

సరదా సామెతలు

అవ్వ ఒడికిన నూలు... తాత మొలతాటికీ సరి!

"ఏమిరా శక్రూ!... నీకేమైనా తెలుసా?"

"లేనట్లే ఉన్నాయిరా శింగూ!"

"జలగలు ఏమైనా ఉన్నాయా?" అని పోలీసులు అడిగారు.

"ఏమిరా శక్రూ! నీకేమైనా తెలుసా?"

"లేనట్లే ఉన్నాయిరా శింగూ!"

పోలీసులు, కొలనులోకి దిగి, ఈత కొడుతూ సేద తీరుతున్నారు.

సుబ్బారావుకు మాత్రం జాక్సన్, నిక్సన్‌తో జరిగిన సంభాషణ గుర్తొస్తోంది. అప్పన్న మాత్రం, ఏమీ టెన్షన్ లేనట్లు హాయిగా జలకాలాడుతున్నాడు.

"బాబూ! పెద్ద సాబ్ వాళ్ల ఇంట్ల ఏదో నగ పోయిందంట కదా? నిజమేనా?" పోలీసులను అడిగాడు శక్రు.

అప్పన్న, సుబ్బారావు మొహామొహాలు చూసుకున్నారు.

"ఆ! అవును. పోయిందట!" అన్నాడు ఓ పోలీస్.

"అడవిలో ఉండే, మీకెలా తెలుసు?" అడిగాడు ఇంకో పోలీస్.

"పెద్ద సాబ్ ఇంట్లో దావత్ కోసం, వికారాబాద్ అడవి నుంచి, కముజు పిట్టలు, జింకలు వేటాడి పంపించినం. అవి, పట్నానికి తీసుక పోయిన యాదిగాడు చెప్పిండు!" అన్నాడు శింగు.

"ఓహ్..." అన్నారు పోలీసులు.

"మరి, ఆ నగ దొరికిందా సాబ్?" అడిగాడు శింగు.

"ఏమో, మాకు తెలియదు!" అన్నడు బదులిచ్చాడు పోలీస్.


"అయినా... రాజుగారి దావత్‌లో నగ ఎత్తుకపోయినారు అంటే, వాళ్ళెవరో జాదూగాళ్ళే సార్. రాజు గారి దగ్గర, ఎంత మంది పోలీసోల్లు ఉంటరు... ఎంత మందీమార్బలం..." అన్నాడు శక్రు.

"ఏమో... పోలీసులలోనే ఎవరైనా ఎత్తుకుపోయి ఉండొచ్చు కదా?" అన్నాడు శింగు.

"పోలీసులు నీ కంటికి, దొంగల్లా కనిపిస్తున్నారా?" సీరియస్‌గా అడిగాడు ఓ పోలీస్.

శక్రు, శింగు మౌనం వహించారు.

సుబ్బారావు, అప్పన్న వంక చూసాడు. అప్పన్న, అదిరిపడి తమాయించుకొని, తన ముఖకవళికలు కనిపించకుండా నీళ్లలోకి మునిగి,




ఏట్లో వేసినా ఎంచి వేయవలెను!

సరదా సామెతలు

ఈదుకుంటూ...ఆ కొలనులో దూరంగా వెళ్ళిపోయాడు.

"పోలీసుల మీద నీకు అనుమానం ఎందుకు వచ్చింది?" అన్నాడు సుబ్బారావ్.

"సార్! తప్పుగా అనుకోకండి. మీరు తెల్లోళ్ళ పోలీసులు. అందుకే, ఏం మాట్లాడాలి అన్నా మాకు భయమే... మా పక్క గూడెంలో గంగిగాడు ఉంటాడు. వాడు పట్నంలో జట్కా తోలుతడు. కానీ, వాడి అసలు పని దొంగతనం. ఒకసారి దొంగతనం చేస్తూ, సికింద్రాబాద్‌లో తెల్ల పోలీసులకు దొరికిండు. ఇంగ అప్పటి నుండి, వాడి మీద కేసులు పెడతం అని బెదిరించి... తెల్లోళ్ళ పోలీసులే వానితోని దొంగతనాలు చేయిస్తున్నారు. ఇప్పసారా తాగినపుడు, ఏడుస్తూ వాడి గోడు చెప్పుకుంటడు." అన్నాడు శక్రు.


విషయాన్ని సుబ్బారావుతో పాటు, ఇంకో ఇద్దరు పోలీసులు విన్నారు.

ఆ ఇద్దరూ క్యాజువల్‌గా విని తమ ఈతలో మునిగారు.

సుబ్బారావు మాత్రం, క్యాజువల్‌గా వినలేదు. సీరియస్‌గా విన్నాడు.

"గంగిగాడిది ఏ గూడెం?"అడిగాడు సుబ్బారావు.

''అంబన్నగూడెం!'' చెప్పాడు శక్రు.




"ఇక్కడికి ఎంత దూరం?"

"అదిగో... ఆ వైపు పావుగంట నడిస్తే ఆ గూడెం వస్తుంది." చెప్పాడు శక్రు.

"ఎందుకు సార్?" అడిగాడు శింగు.

"ఏ..ఏంలేదు. ఉత్తిగానే అడిగాను... విప్పసారా అన్నావ్ కదా! దొరుకుతుందేమోనని..." అబద్ధం చెప్పాడు సుబ్బారావు.

శక్రు, శింగు నవ్వి– "విప్పసారా కోసం ఆ గూడెందాకా ఎందుకు సార్!... మా గూడెంలో కూడా దొరుకుతుంది... తాగుతరా సార్? తెస్తాం!"

"లేదు లేదు. మేము ట్రైనింగ్‌లో ఉన్నాం. కాబట్టి తాగకూడదు. ట్రైనింగ్ ముగించుకొని వెళ్ళిపోయే రోజు వచ్చి...తాగుతాను!" మళ్ళీ అబద్ధం చెప్పాడు సుబ్బారావు.

ఇద్దరూ తలలూపారు.

'గంగిగాడు!' మనసులో అనుకున్నాడు సుబ్బారావు.

పోలీసులు ఈత ముగించి, తమ దేరాల దగ్గరికి వచ్చారు.

ఆ తర్వాత, అందరూ వేడివేడి అన్నం, పప్పు, గోరుచిక్కుడు కూర, మజ్జిగతో పోలీసులు డిన్నర్ ముగించారు.


సుబ్బారావు, క్యాంప్‌లో డ్యూటీలు అలాట్ చేసే రిచర్డ్‌సన్ దగ్గరికి వెళ్ళి... సెల్యూట్ చేసాడు.

"చెప్పు సుబ్బారావ్! మళ్ళీ ఏంటి? అప్పన్నతో ఏదైనా గొడవా?"

"సర్...అది మీకెలా...."

"నాకెలా తెలిసింది అంటావా?... జాక్సన్ దొరగారు చెప్పారులే!"

"ఓహ్.. ఓకే సర్! ఈరాత్రి మీరు వేయ




సరదా సామెతలు

కూడు గుడ్డ అడగకపోతే బిడ్డను సాకినట్లు సాకుతాను అన్నదట!

బోయే సెంట్రీ డ్యూటీలో దయచేసి నన్ను వేయండి సర్...” అన్నాడు సుబ్బారావ్.

“కమాన్ సుబ్బారావ్! ఈపాటికే నాలుగు వైపులా నలుగురికి సెంట్రీ డ్యూటీ వేసాను. కాసేపట్లో వాళ్లు బయల్దేరతారు కూడా! పైగా, సెంట్రీ డ్యూటీ అంటే రాత్రంతా నిద్ర ఉండదు కదా! అడిగి మరీ డ్యూటీ వేయించు కుంటున్నావ్... ఏంటి సంగతి?” అన్నాడు రిచర్డ్ సన్.

“నేను, ఆ అప్పన్న ఒకే దేరాలో పడుకోవాలి సర్. కానీ, నాకు అతడిని చూస్తుంటే కంపరంగా ఉంది.. నేనే అతడి మీద కంప్లైంట్ ఇచ్చాను. ఆ విషయాన్ని మనసులో ఉంచుకొని,అతడు ఏ అర్ధరాత్రో ఏ గండుచీమలనో తెచ్చి నా దుప్పట్లో వేస్తే నా గతేం కాను సార్! అందుకే... సెంట్రీ డ్యూటీ అడుగుతున్నాను.”

“హౌ సిల్లీ! అప్పన్న అలా ఎందుకు చేస్తాడు?”

“ఏమో సార్! చేసినా చెయ్యకపోయినా... కలలో కూడా నాకు అదే కనిపించి, నాకు నిద్రపట్టదు. ప్లీజ్ సర్!” అన్నాడు సుబ్బారావు.

రిచర్డ్‌సన్ కాసేపు ఆలోచించి, ఒక పోలీస్‌ను సెంట్రీ డ్యూటీ నుండి తప్పించి, ఆ డ్యూటీ సుబ్బారావుకు వేసాడు.


దేరాలు ఉన్న ప్రాంతానికి, కిలోమీటర్ దూరంలో...నాలుగు వైపులా, ఒక్కో పోలీస్ తుపాకీ ధరించి మరీ కాపలా కాస్తారు... ఏదైనా సమస్య అనిపిస్తే... గట్టిగా విజిల్ వేసి అందరినీ నిద్ర లేపి, అలర్ట్ చేస్తారు.

అడవిలో అటూ, ఇటూ తిరిగే గిరిజనులను మాత్రం సెంట్రీలు ఇబ్బంది పెట్టకూడదు. సెంట్రీలు తినడానికి బిస్కట్లు, పండ్లు, చేగోడీలు ఉంటాయి. కునుకు వేయకుండా కాపలా కాయాలి.

సుబ్బారావు సెంట్రీ డ్యూటీకి వెళ్ళడం చూసి... అప్పన్న ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ తన దేరాలోకి వెళ్ళి, నడుము వాల్చాడు.

సుబ్బారావు నడుచుకుంటూ, క్యాంపుకు కిలోమీటర్ దూరంలో తూర్పు వైపు, ఒక మంచె మీదికి ఎక్కి, డ్యూటీ చేయసాగాడు.




సరిగ్గా అరగంట తర్వాత, మంచె దిగి... ఆ చీకట్లో అంబన్నగూడెం వైపుకు నడక సాగించాడు.

‘ఎలాగైనా సరే, ఈ వజ్రాల దొంగతనం సంగతి తేల్చి పారేయాలి. లేకపోతే నా పోలీస్ వృత్తికే అవమానం... పైగా, నాతో పాటు వచ్చిన అప్పన్న... ఆ దొంగతనంలో ఉన్నాడని తెలిసాకా ఎలా వదులుతాను. ఆ నగ, పాతాళంలో ఉన్నాసరే తవ్వి మరీ బయటికి తీయిస్తాను!’ అని మనసులో అనుకుంటూ నడక సాగించాడు.

దారిలో హైనా కనిపించింది... వెంటనే చెట్టెక్కాడు. **(సశేషం)**


సరదా సామెతలు

**ఉల్లి పది తల్లుల పెట్టు!**

# పదానందం



కూర్పు: పోపూరి విశ్వనాథ్, 9133197111




సమాధానం వచ్చే సంచికలో...

**ఆధారాలు:**

**అడ్డం:**

1. మనిషికి అసలైన ఆభరణం (2)
2. చెదిరిపోయిన జైనగురువు (5)
6. భవిష్యత్తులో ఏమైనా జరగవచ్చు అనే సామెత (8)
9. అష్టాచమ్మా లాంటి ఒక పాత ఆట (2)
10. పరధ్యానం (3)
12. అచ్చతెలుగులో సంగతి, విషయం (2)
13. సరైన అమ్మకం ధర వస్తేనే ఇది అవుతుంది (4)
15. బంగారంతోటిది (2)
16. అత్యంత ప్రముఖమైన శైవక్షేత్రం (2)
17. మనం తాగేది బట్టలకూ పెడతారు! (2)

**నిలువు:**

1. సర్వేన్ద్రియాణాం....ప్రధానం అని సామెత (3)
3. 'సుత్తి' తనపేరులో కలిసిపోయిన హాస్యనటుడు (6)
4. ఈ జన్మ ఉత్తమమంటారు (3)
5. కలకత్తా అంటే ఈ వారధి గుర్తుకొస్తుంది (2)
7. దొంగలు చేసేది (3)
8. మహామంత్రి, అప్పాజీ (4)
9. రౌడీతనం, దౌర్జన్యం! (4)
11. ఆవు అరుపు (2)
12. సేవ, చాకిరీ (3)
14. పాము వేసేది తలక్రిందులైంది (2)

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాసపత్రిక

హాస్యానందం

సంవత్సర చందా- రూ 300/-లు

రెండేళ్ళ చందా- రూ 500/-లు

జీవితచందా- రూ 5000/-

చందాదారులుగా చేరండి...

నవ్వే లక్షణాన్ని మీ స్వంతం చేసుకోండి!

మీ చందాని ఈ కింది నెంబరుకు గూగుల్ పే / ఫోన్‌పే ద్వారా పంపవచ్చును.

9 8 4 9 6 3 0 6 3 7

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

రండి!  దర్శించండి!!  తరించండి!!!

# శ్రీ అష్టాదశ శక్తిపీఠ సహిత శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం



**కీ॥శే॥ శ్రీ గట్టు రాం రాజేశం గుప్తగారి సత్సంకల్పముతో...**

గౌ॥ శ్రీమాన్ కె.వి.రమణాచారి IAS, Retd గారి పర్యవేక్షణలో...

## ఆనంద నిలయం ఆవరణలో
## గ్రా॥ కొండపాక. జి॥ సిద్ధిపేట

అమ్మవారి అనంతరూపాలలో అష్టాదశ శక్తి స్వరూపాలు అత్యంత శక్తివంతమైన రూపాలు. ఒక్కో రూపం ఒక్కోరకంగా ప్రభావవంతమైనది. అమ్మవారి ఆవిర్భావంతో, మన భారతావని పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుచున్నది. అంతటి గొప్ప మహిమాన్విత శక్తిపీఠ క్షేత్రంగా భారతదేశంలో, మన తెలంగాణ రాష్ట్రంలో సిద్ధిపేట జిల్లాలోని కొండపాక గ్రామంలో ఆగమశాస్త్ర విధానంలో వాస్తురీత్యా చక్కని శిల్పసంపదతో నాణ్యత గల నిర్మాణముతో శ్రీశ్రీశ్రీ పుష్పగిరి పీఠాధీశ్వరుల.... ఆశీరనుగ్రహ నిర్వహణలో త్యాగధనుల విరాళములతో ఒక అద్భుతమైన అష్టాదశ శక్తి క్షేత్రంగా శాస్త్రీయ విధానంగా అతి త్వరలో వైభవోపేతంగా ప్రతిష్ఠింపబడుతున్నదని తెలుపుటకు సంతోషిస్తున్నాం. ఇంకా నిర్మాణంగా నున్న, రాజగోపురం, ధ్యాన మండపం, యజ్ఞశాల, వంటశాల, అర్చకుల గృహసముదాయం, భక్తులకు నివాస వసతి గృహసముదాయం అనేక హంగులతో సొబగులతో నిర్మించుటకు సంకల్పించినాం. ఇంతటి గొప్ప విశిష్ఠత గల వైభవోపేతమైన ఈ శాస్త్రీయ అష్టాదశ శక్తిపీఠ రామలింగేశ్వర స్వామి క్షేత్రానికి భక్తులు, దాతలు యథామతిగా యథారీతిన తమ తమ శక్త్యానుసారంగా తను, మన, ధన, సేవా సహకారాలందించి ఈ పవిత్ర పుణ్యకార్యక్రమంలో యథోచితంగా పాల్గొనగలరని సకల భక్తజనావళిని సాదరపూర్వకంగా ఆశిస్తూ ఆహ్వానిస్తున్నాం.

**ఆలయ ట్రస్టు సభ్యులుగా చేరడానికి రూ.3,00,000 విరాళం అందించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కండి!**

ట్రస్ట్‌కు ఇచ్చే విరాళాలకు ఇన్‌కంటాక్స్ 80-జి సెక్షన్ ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది.


**Provisional Approval Number AAHTA 8091JF20206**

Ashtadasha Shakthi Peetha Sahitha Ramalingeswara Swamy Charitable Trust,
A/C.No-39153802660, IFSC-SBIN005881, Branch: SBI, ADB, Siddipet

వివరాలకు సంప్రదించండి:

శ్రీ అయిత నాగరాజు-9583599999, శ్రీ పెద్ది వైకుంఠం-9440003943, శ్రీ గట్టు రవీందర్-9848504656

Hasyanandam August-2023. RNI No. APTEL 08387/01/1/2003-TC



చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548